


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 14 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-

## మహిళలకు నెలకు రూ 2,100



### రూ.500కే గ్యాస్ సిలిండర్..!!

**హర్యానా :** హర్యానాలో ఎన్నికల రాజకీయం పీక్ కు చేరింది. రెండు ప్రధాన పార్టీలు హెూరా హెూరీగా తలపడుతున్నాయి. ఎన్నికల హామీల్లోనూ నువ్వా నేనా అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. హర్యానా ఎన్నికల మేనిఫెస్టోను కాంగ్రెస్ రిలీజ్ చేసింది. సాత్ వాదే పక్కే ఇరదే'పేరుతో రూపొందించిన మేనిఫెస్టోను పార్టీ చీఫ్ ఖర్గే విడుదల **మిగతా 2లో..**

## జమ్మూ కాశ్మీర్‌లో పోటెత్తిన ఓటర్లు



### గత 7 ఎన్నికల్లో ఇదే రికార్డు..!

జమ్మూ కశ్మీర్ : జమ్మూ కశ్మీర్‌లో పదేళ్ల తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు చురుగ్గా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత మారిన పరిస్థితుల ప్రభావమో, పెరిగిన రాజకీయ **మిగతా 2లో..**


## పేజర్ల తర్వాత పేలిన వాకీటాకీలు



**లేబనాన్ :** లేబనాన్‌లో మరో సారి ఊహించని రీతిలో దాడులు చేసుకున్నాయి. వేలాది పేజర్లు పేలిపోయిన ఘటన మరువక ముందే.. తాజాగా వాకీటాకీపేలాయి. పేజర్ల పేలుళ్ల ఘటనలో మృతి చెందిన హెజ్బుల్లా సభ్యులు, ఓ చిన్నారి అంత్యక్రియలు నిర్వహిస్తున్న సమయంలోనే లెబనాన్ రాజధాని బీరూట్‌లో ఈ పేలుళ్లు చోటు చేసుకున్నాయి. దేశంలోని **మిగతా 2లో..**

## తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు

### ఎన్డీడీబీ రిపోర్టులో సంచలన విషయాలు



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రసాదం లడ్డూ అంటే కోట్లాది మంది భక్తులకు ఎంతో పరమ పవిత్రమైనది. అలాంటి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలపడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా, తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగిస్తున్నట్లుగా ఎన్డీడీబీ నివేదిక తేల్చడం గమనార్హం. గత వైసీపీ ప్రభుత్వ హాయంలోనే భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఈ వ్యవహారం నడిచిందని టీడీపీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. వైఎస్సార్సీపీ హయాంలో **మిగతా 2లో..**

## పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం కసరత్తు






**తల్లికి వందనం, ఉచిత బస్సు అమలుపై కీలక నిర్ణయం..!!**

**రైతుల ఖాతాల్లో డబ్బులు**

**వరద బాధితులకు కొత్తగా రుణాలు**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీ ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలు పై కసరత్తు ప్రారంభించింది. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం..తల్లికి వందనం పథకాల అమలు పైన చర్చ జరిగింది. ఈ సమయంలోనే కీలక నిర్ణయం తీసుకున్నారు.

**హామీల అమలు :** ఎన్నికల సమయంలో కూటమి నేతలు **మిగతా 2లో..**

## చంద్రబాబు సర్కార్‌కు జెత్వానీ బిగ్ ట్విస్ట్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో సంచలనం రేపుతున్న ముంబై నటి కాదంబరీ జెత్వానీ కేసును ప్రభుత్వం సీరియస్ గా తీసుకుని దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులతో పాటు మరో ఇద్దరు కింది స్థాయి పోలీసు అధికారుల్ని కూడా సస్పెండ్ చేసింది. ఇంతవరకూ బాగానే ఉన్నా కాదంబరీ జెత్వానీపై గతంలో వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ పెట్టిన కేసు మాత్రం వెనక్కి తీసుకోలేదు. దీంతో ఆ కేసే ఇప్పుడు కీలకంగా మారిపోయింది. ఇవాళ సచివాలయానికి తన లాయర్లతో కలిసి వచ్చిన కాదంబరీ జెత్వానీ హెూంమంత్రి వంగలపూడి అనితను కలిశారు. అప్పట్లో వైసీపీ పెద్దల ఆదేశాలతో ఐపఎస్‌లు **మిగతా 2లో..**

## పవన్‌తో బాలినేని, సామినేని భేటీ

### జనసేనలో చేరాక ఇచ్చే పదవులివేనా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో వైసీపీ అధికారం కోల్పోయాక ఆ పార్టీలో ఎదురవుతున్న పరిస్థితుల నేపథ్యంలో కీలక నేతలైన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తాజాగా ఆ పార్టీని వీడారు. వీరిద్దరూ ఇవాళ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి వెళ్లి కలిశారు. జనసేన పార్టీలో చేరేందుకు వీరిద్దరూ తమ ఆసక్తిని పవన్ కళ్యాణ్ కు తెలిపారు. దీంతో పవన్ కళ్యాణ్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఇవాళ **మిగతా 2లో..**

## ఉండేదెవరు ? పోయేదెవరు ?

### జిల్లాల వారీగా నేతలతో జగన్ వరుస భేటీలు..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో అధికారం కోల్పోయాక వైసీపీకి కష్టకాలం నడుస్తోంది. ముఖ్యంగా అసెంబ్లీలో కేవలం 11 ఎమ్మెల్యేలకే పరిమితం కావడం, మండలిలో బలం ఉన్నా ఏమీ చేయలేని పరిస్థితులు

**మిగతా 2లో..**

## నిధులున్నా, లేకున్నా అభివృద్ధి ఆగదు

ప్రభుత్వ ఉద్యోగుల ప్రజా సేవల పనితీరు భేష్ .. మండల యంత్రాంగాన్ని కదిలించిన పర్వత సురేష్

2 గంటల పాటు మండుటెండలో ఉరుకులు పరుగులు

శంఖవరం గ్రామ పారిశుద్ధ్యంపై అఖిలపక్షం తనిఖీ.. గృహస్తుల అపారిశుద్ధ్యంపై హెచ్చరికలు జారీ





**శంఖవరం, విశ్వం వాయిస్ :** నిధులు ఉన్నా, లేకున్నా శంఖవరం గ్రామాభివృద్ధిని ఎంత మాత్రమూ కుంటుపడ నీయమని, ఏవిధంగానైనా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించి తీరుతామని పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ ఘంటాపథంగా చెప్పారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన స్థానిక పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాభివృద్ధికి సంపూర్ణంగా సహకారం అందించడానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కృతనిశ్చయంతో ఉన్నారని సురేష్ వెల్లడించారు. గ్రామంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కూడా గ్రామ అభివృద్ధికి పరస్పర సమన్వయ, సహకారంతో ఏ లేటూ వారి స్థాయిలో సక్రమంగా విధులను నిర్వహిస్తూ ఉన్నారని ఆయన కితాబు ఇచ్చారు. శంఖవరం ప్రజల ఆరోగ్యంపై ఎమ్మెల్యే ప్రత్యేక **మిగతా 2లో..**

## టూరిజం హబ్‌గా ఆంధ్రప్రదేశ్



- సెప్టెంబర్ 27న వరల్డ్ టూరిజం డే
- విజయవాడలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా పలు కార్యక్రమాలు
- కేంద్ర ప్రభుత్వ శాసి, ప్రసాద్, స్వదేశీ దర్శన్ స్కీంలతో రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి చర్యలు
- రాష్ట్రంలో 4 ఐకానిక్ టూరిస్ట్ సెంటర్స్ ఏర్పాటు
- శ్రీశైలంలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో అన్ని చోట్ల టూరిజం అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవం నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్ల అంశంపై గురువారం రాజమహేంద్రవరంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మంత్రి కందుల దుర్గేష్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1980వ సంవత్సరం నుండి ప్రపంచవ్యాప్తంగా పర్యాటక దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 27వ తేదీన **మిగతా 2లో..**

## మహిళలకు నెలకు రూ 2,100

చేశారు. దీనికి కౌంటర్ గా బీజేపీ తమ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించింది. బీజేపీ మేనిఫెస్టో హర్యానాలో బీజేపీ గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతోంది. తాజాగా కాంగ్రెస్ పార్టీ హర్యానా ఓటర్లకు హామీలు గుప్పించింది. మేనిఫెస్టోలో పలు అంశాలను పార్టీ ప్రస్తావించింది. హర్యానాలో తాము అధికారంలోకి వస్తే కులగణన చేపడతామని, ఓబీసీ క్రీమిలేయర్ లిమిట్ ను రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఏడు పథకాల అమలు చేస్తామని ప్రకటించింది. అన్ని వర్గాలను ఆకట్టుకొనే ప్రయత్నం చేసింది. ఏపీలో పక్కాగా నిజమైన కేకే సర్వే- హర్యానా ఎన్నికలపై ఏం చెప్పిందో తెలుసా ? కొత్త పథకాలతో కాంగ్రెస్ కు కౌంటర్ గా బీజేపీ తమ మేనిఫెస్టోలో ఆకర్షణీయ పథకాలను ప్రకటించింది.లడో లక్ష్మీ యోజన పథకం కింద మహిళలకు నెలకు రూ.2,100 ఇస్తామని హామీ ఇచ్చింది. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని, హర్ ఘర్ గృహిణి యోజన కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చింది. హరియాణాకు చెందిన ప్రతీ అగ్నివీర్‌కు కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని పేర్కొంది. సంకల్ప పత్ర పేరిట రోహ్‌తక్‌లో ఈ మేనిఫెస్టోను బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా విడుదల చేశారు.

## జమ్మూ కాశ్మీర్‌లో పోటెత్తిన ఓటర్లు

చైతన్యమో, మరే ఇతర కారణమో తెలియదు కానీ తొలి దశ పోలింగ్ లో మాత్రం భారీగా ఓటర్లు పాల్గొన్నారు. దీంతో నిన్న జరిగిన పోలింగ్ లో గత ఏడు అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక పోలింగ్ శాతం నమోదైంది. జమ్మూకశ్మీర్ లోని 24 సీట్లకు జరిగిన తొలి దశ పోలింగ్ లో ఏకంగా 61 శాతం పోలింగ్ నమోదైందని ఈసీ ప్రకటించింది. గతంలో 50 శాతం చేరుకోవడమే కష్టంగా ఉన్న పరిస్దితుల నుంచి ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 60 శాతం పైగా పోలింగ్ నమోదు కావడంతో ఈసీతో పాటు రాజకీయ పార్టీలు కూడా దీనిపై చర్చించుకుంటున్నాయి. నిన్న జరిగిన ఎన్నికల్లో ఇందర్ వాల్ నియోజకవర్గంలో అయితే ఏకంగా 82 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. జమ్మూకాశ్మీర్ ఎన్నికలు: 59 శాతం ఓటింగ్ నమోదు తొలి దశ ఎన్నికల్లో మొత్తం 23 లక్షల ఓటర్లు 219 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చబోతున్నారు.

## పేజర్ల తర్వాత పేలిన వాకీటాకీలు

పలు ప్రాంతాల్లో వాకీటాకీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు పేలాయని.. ఈ ఘటనల్లో తొమ్మిది మంది మృతి చెందారని, 300 మందికిపైగా గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరోవైపు, బీరూట్ లోని అనేక ప్రాంతాల్లో గృహావసరాలకు వినియోగించే సౌరశక్తి వ్యవస్థలు పేలినట్లు అధికారిక మీడియా వెల్లడించింది. భారతీయ సినీ ఇండస్ట్రీలో అరుదైన రికార్డు నెలకొల్పిన ప్రభాస్ లెబనాన్ లోని పలు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించాయని హెజ్బుల్లా కూడా ప్రకటించింది. వాకీటాకీలు పేలిపోవడం వల్లే ఈ ఘటనలు చోటు చేసుకున్నాయని తెలిపింది. కాగా, లెబనాన్, సిరియాల్లో మంగళవారం ఒకేసారి వందలాది పేజర్లు పేలిన ఘటన ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనకు గురిచేసిన విషయం తెలిసిందే.

## జంతువుల కొవ్వు

ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ల్యాబ్ నిర్ధారించిన నివేదికలను టీడీపీ నేతలు తాజాగా బయటపెట్టారు. నివేదికల్లో పొందుపర్చిన అంశాలను ప్రస్తావిస్తూ.. మాజీ సీఎం జగన్?పై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లడ్డుల్లో నెయ్యిపై జులై 8, 2024న ల్యాబ్‌కు పంపించగా.. జులై 17వ తేదీన ల్యాబ్ నివేదిక ఇచ్చిందన్నారు. ఆవు నెయ్యిలో సోయాబీన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమ బీన్, మొక్కజొన్న, పత్తి గింజలతోపాటు చేప నూనె, బీఫ్ టాలో, పామాయిల్, పంది కొవ్వు కూడా ఇందులో వాడినట్లు నివేదికలో స్పష్టమైందని ఆనం పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ల్యాబ్ ద్వారా వైఎస్సార్సీపీ బండారం బట్టబయలైందన్నారు. నెయ్యి కొనుగోళ్లలో ఎటువంటి నాణ్యత పాటించలేదని, ఆధారాలతో సహా నిరూపించారు. నాణ్యమైన నెయ్యికి రూ.వెయ్యికి పైగా ఖర్చవుతుందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూ.320కి నెయ్యి టెండర్లు పిలిచిందని ఆనం తెలిపారు. నలుగురికి నెయ్యి టెండర్ కాంట్రాక్టు ఇచ్చారని, నాణ్యమైన నెయ్యి రూ.320కి ఇచ్చే వారు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించారు. లంచాల కోసం 15 వేల కిలోల నెయ్యి టెండర్ ఇచ్చారని.. ఆవు నెయ్యి విషయంలో ల్యాబ్ సర్టిఫికేషన్ లేదన్నారు. నెయ్యి సర్టిఫికేషన్‌కు రూ.75 లక్షలతో ల్యాబ్ పెట్టే పరిస్థితిలో లేరా? అని ఆనం నిలదీశారు. నెయ్యి విషయమై ఎన్డీడీబీ ల్యాబ్‌లో పరీక్షలు చేసిందన్నారు. నెయ్యిలో చేప నూనె, పామాయిల్, గొడ్డు మాంసంలో వచ్చే పదార్థాలు కలిపినట్లు తేలిందన్నారు. నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపినట్లు నివేదికలో వెల్లడైందని ఆనం వెంకటరమణారెడ్డి వివరించారు.

## జెత్వానీ బిగ్ ట్విస్ట్

తనను ఎలా వేధించారో వివరించారు. తనకు ఇప్పటికైనా న్యాయం చేయాలని కోరారు. అలాగే అప్పట్లో వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పీఎస్ లో తనపై పెట్టిన కేసు వెనక్కి తీసుకోవాలని కోరారు. అయితే దీనిపై హోంమంత్రి అనిత ఆమెకు నేరుగా హామీ ఇవ్వలేదని తెలుస్తోంది. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని చెప్పి పంపినట్లు తెలుస్తోంది. యూపీఎస్సీ అభ్యర్థులకు అలర్ట్.. రేపటినుంచే సివిల్స్ మెయిన్స్ 2024 పరీక్షలు ప్రారంభం.. అక్కడే పెద్ద ట్విస్ట్ ఉంది. హోంమంత్రితో భేటీ తర్వాత బయటికి వచ్చిన కాదంబరి లాయర్ నర్రా వెంకటేశ్వరరావు అసలు విషయం బయటపెట్టారు. ఏపీలో కాదంబరిపై పెట్టిన కేసు వెనక్కి తీసుకుంటే ఇందుకు కారణమైన ముంబైలో పారిశ్రామికవేత్తపై తాము ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## కూటమి ప్రభుత్వం కసరత్తు

సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారు. వాటి అమలు దిశగా ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ ను రూ 4 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇక, ఇప్పుడు సూపర్ సిక్స్ హామీల అమలు దిశగా మంత్రివర్గంలో చర్చ జరిగింది. మహిళలకు ఇచ్చిన హామీల్లో దేన్ని ముందు అమలు చేయాలన్న అంశంపైన చర్చించారు. ఉచిత వంట గ్యాస్ పథకం, ఉచిత బస్సు సౌకర్యం రెండింట్లో ఏది ముందు అమలు చేయాలనే దాని పైన మంత్రులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేసారు.

**ఆ రెండు పథకాలపై :** ఎక్కువ మంది ఉచిత వంట గ్యాస్ పథకానికే మొగ్గు చూపారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇచ్చే పథకాన్ని వచ్చే దీపావళి నుంచి అమలు చేయాలని..నాలులు నెలలకో సిలిండర్ చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు. దాని తరువాత తల్లికి వందనం పథకాన్ని, ఆ తరువాత తల్లికి వందనం పథకాన్ని అమలుకు నిర్ణయం తీసుకున్నారు. ఆ తరువాతనే ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని దశల వారీగా అమలు చేయాలని నిర్ణయించారు. దీంతో, వచ్చే సంక్రాంతికి ఒక పథకం..వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి మరో పథకం అమలు దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

**ప్రభుత్వం కసరత్తు :** తల్లికి వందనం కింద బడికి వెళ్లే ప్రతీ విద్యార్థి తల్లి ఖాతాల్లో ఏటా రూ 15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని నాడు కూటమి నేతలు హామీ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం మంత్రి లోకేష్ ఈ పథకం పైన అందరి అభిప్రాయాలను తీసుకొని గత ప్రభుత్వం కంటే మెరుగ్గా అమలు చేస్తామని వెల్లడించారు. దీని పైన ఇప్పటికే వైసీపీ విమర్శలు చేస్తోంది. ఇప్పుడు ప్రభుత్వం ఈ పథకాలను వరుసగా అమలు దిశగా ఆలోచన మొదలు పెట్టింది. అయితే, ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని వీటి అమలు కోసం ముహూర్తం ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది.

**రైతుల ఖాతాల్లో డబ్బులు :** చంద్రబాబునాయుడు సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోంది. ప్రధానంగా రైతులు ఉద్యాన పంటలు సాగుచేసేందుకు అవసరమైన రాయితీని ఇచ్చేందుకు, ఆ సాగుకు అవసరమైన పరికరాలను సంబంధిత కంపెనీలచేత ఇప్పించేందుకు ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించింది. కంపెనీల ప్రతినిధులతో అధికారులు మాట్లాడారు. తాజాగా ఉద్యాన పంటలు సాగుచేసే రైతులకు ప్రభుత్వం మరో శుభవార్తను వినిపించింది. రూ.6 కోట్ల రాయితీ రాష్ట్రంలోని హార్టీకల్చర్ రైతులకు రాయితీ కింద దాదాపు రూ.6 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీఅయ్యాయి. జులైలో కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు డీబీటీ ఇన్ పుట్ రాయితీని 8376 మంది రైతులకు అందించనున్నారు. అలాగే నిన్న జరిగిన కేబినెట్ భేటీలో రైతుల సంతకాలు అవసరం లేకుండా వారికి కౌలు కార్డులు అందించాలనే కీలకమైన నిర్ణయం కేబినెట్ తీసుకుంది. రైతుల భూమి హక్కులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఈ కార్డులు ఇవ్వాలని, దీనిపై యాజమాన్యానికి ఉన్న అపోహలను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**వరద బాధితులకు కొత్తగా రుణాలు :** వరద బాధితుల రుణాల విషయంలో బ్యాంకులు కీలక నిర్ణయం తీసుకున్నాయి. బాధితులకు సంబంధించిన రుణాలను రీషెడ్యూల్ చేయటానికి ముందుకు వచ్చాయి. రుణాల చెల్లింపుకు ఏడాది పాటు మారిటోరియం విధించాయి. ఏపీ ఆర్థిక శాఖ అధికారులు ఈ అంశాన్ని నిర్ధారించారు. రుణాల పొందిన పలు కేటగిరీలకు చెందిన వారికి ఈ సదుపాయం వర్తిస్తుంది. రీషెడ్యూల్ తో పాటుగా కొత్తగా వినియోగ రుణాలు పొందవచ్చని వెల్లడించారు. బాధితుల కోసం వరద బాధితుల కోసం ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. వరదలతో భారీగా నష్టపోయిన వారికి విద్యుత్ బిల్లుల చెల్లింపును వాయిదా వేసారు. ఇదే సమయంలో వరద బాధితులకు రుణాల చెల్లింపులకు ఏడాది పాటు మారిటోరియం విధించటానికి బ్యాంకులు అంగీకరించాయి.

## పవన్‌తో బాలినేని, సామినేని భేటీ

మధ్యాహ్నం బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను వేర్వేరుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి వచ్చి కలిశారు. ఈ సందర్భంగా వీరిద్దరూ వైసీపీని వీడాల్సిన పరిస్థితులపై ఆయనకు వివరించారు. అలాగే జనసేనలోకి వచ్చాక తమకు లభించే గౌరవంపైనా చర్చించారు. ఈ మేరకు పవన్ వారికి కీలక హామీలు ఇచ్చినట్లు తెలుస్తోంది. వైసీపీ తరహాలో కాకుండా సీనియర్ నేతలకు కీలక పదవులు ఇస్తామని చెప్పినట్లు తెలిసింది.

## ఉండేదెవరు ? పోయేదెవరు ?

ఉండటంతో నేతలు ఒక్కొక్కరుగా జారుకుంటున్నారు. ఇందులో అధినేత జగన్ కు అత్యంత సన్నిహితులైన బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను వంటి వారు ఉండటంతో ఏం చేయాలో తెలియక ఇతరులు సతమతం అవుతున్నారు. ఈ నేపథ్యంలో జగన్ పార్టీకి చెందిన జిల్లాల నేతల్ని పిలిపించుంటున్నారు. నిన్న నెల్లూరు జిల్లా నేతలతో భేటీ అయిన జగన్, ఇవాళ ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన నేతలతో భేటీ అయ్యారు. ఇందులో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల వైసీపీ నేతలు ఉన్నారు. వీరితో జిల్లాల వారీగా ఆయన భేటీలు అవుతున్నారు. ఆయా జిల్లాల్లో తాజా పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. పార్టీ ఫిరాయించే అవకాశం ఉన్న నేతల్ని గుర్తించాలని, వారి విషయంలో చర్చలు జరపాలని కూడా కోరుతున్నట్లు తెలుస్తోంది. రేవంత్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకోండి:

## అభివృద్ధి ఆగదు

శ్రద్ధ చూపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ఆదివారం దాసరి కుటుంబానికి చెందిన స్థానికుడు ఒకరికి ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు రౌతులపూడి సామాజిక ఆరోగ్య కేంద్రం (రెడ్డి నారాయణ మూర్తి ప్రజా వైద్యశాల) వైద్యురాలు జానకితో మాట్లాడి అక్కడ మెరుగైన వైద్య సహాయాన్ని అందించా మన్నారు. ఆస్పత్రుల్లో చేరిన శంఖవరం ప్రజల గురించి నాటి నుంచి నేటి వరకూ కూడా ఉదయం, సాయంత్రం వేళల్లో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో గ్రామంలో రోగాల తీవ్రతపై ఆరా తీస్తూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులను ఆమె పరోక్షంగా పర్యవేక్షిస్తున్నారు అన్నారు. శంఖవరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మందులు, పరికరాలూ సరిపోకపోతే రౌతులపూడి, ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రాల నుంచి తెప్పించి మెరుగైన వైద్యం అందిస్తామని సురేష్ శంఖవరం ప్రజలకు మీడియా ద్వారా హామీ ఇచ్చారు. గ్రామంలో గ్రేడ్ 1 సీనియర్ అధికారి కార్యదర్శిగా ఉన్నారని, ఈయన ప్రతీ రోజు తాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహిస్తూ, నీళ్ళ ట్యాంకులను పరిశుభ్రం, క్లోరినేషన్ చేయిస్తూ ఉన్నారని వెల్లడించారు. ఇంత చేస్తున్నప్పటికీ వాటర్ ట్యాంకులో కోతి పడి తాగు నీటి కాలుష్య కారక మైందని సోషల్ మీడియా వేదికగా కొంత మంది తప్పుడు ప్రచారంలో చేస్తున్నారని, వాటర్ ట్యాంకులు పైన మూతలు బిగించి ఉంటాయి అన్నారు. తాహసిల్దార్ ఆదేశాలు మేరకు వీఆర్వోలు కూడా నీళ్ళ ట్యాంకుల పరిశుభ్రతను ప్రతీ రోజూ ఎప్పటి కప్పుడు పరిశీలిస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ డయోరియా కేసులు నమోదయ్యాయి అంటే వాతావరణ పరిస్థితులు, సరిపడునంత నీటిని తాగక పోడం, ఎండల వేడికి శరీరం ఉష్ణోగ్రత పెరిగి శరీరంలోని నీరు బయటకు పోయి డీ హైడ్రేషన్, అజీర్తి, పరిశుభ్రత పాటించక పోడం, సామూహిక సహపంక్తి భోజనాలు తదితర పలు కారణాలు వెలుగులోకి వచ్చాయి అన్నారు. అంతే తప్ప కోతి పడింది, తాగు నీరు కలుషితం అన్న రెండూ కూడా తప్పుడు ప్రచారాలు, వీటిని ప్రజలు ఎవరూ నమ్మొద్దని మీడియా ముఖంగా కోరారు. ఎన్.డి.ఏ. ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులు చాలా చక్కగా విధులను నిర్వహిస్తున్నారని, ప్రజలకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో ఎవరూ చెప్పకుండానే అప్రమత్తంగా ఉంటున్నారు అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక అవసరాలైన తాగు నీరు, విద్యుత్ సౌకర్యం, సంపూర్ణ పారిశుధ్యం, వైద్య సౌకర్యాల కల్పనలో ఎటువంటి అలసత్వం లేకుండా బాధ్యతాయుతంగా సేవలను అందిస్తున్నారని పర్వత సురేష్ కితాబ్ ఇచ్చారు. ఈ విషయంలో నిధులు అందుబాటులో ఉన్నా, లేకున్నా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో ప్రజల కనీస అవసరాలు తీరుతాయని అన్నారు. అందువల్ల ప్రజలు ఏ అపోహలు నమ్మొద్దని, ఆందోళనకు గురి కావొద్దని ధైర్యం చెప్పారు. ప్రజలకు ఏం విపత్తు వచ్చినా అన్ని వర్గాల, పార్టీల, మతాల, నాయకుల సహకారంతో సమస్యలను అధిగమిస్తా మన్నారు. దీనికి ముందు మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఎన్.డి.ఏ. కూటమి నేతలు, మీడియా, ప్రజలతో కలిసి ఓ అఖిల పక్షం మాదిరి సామూహికంగా వెళ్లి 11 గంటల నుంచి 12 గంటల వరకూ మండుటెండలో ఉరుకులు పరుగులతో తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని తాగు నీటి ట్యాంకులను, మురుగు నీటి కాలువలు, రోడ్లపై చెత్తా చెదారాన్ని, స్థానిక అంగడి స్థలాన్ని, పంచాయుతీ స్థలాల ఆక్రమణలను, గృహస్తులు తమ ఇంటి వద్ద స్వయంగా పారిశు ధ్యానికి పాల్పడుతున్న పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. పారిశుధ్యానికి, ఆక్రమణలకూ పాల్పడొద్దని కొందరు గృహస్థులకు నోటి మాట ఆదేశాలు, హెచ్చరికలు జారీచేసారు. పారిశుధ్యం మెరుగుకు కార్యాచరణ రూపకల్పనపై అధికారులతో సమాలోచనలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో మండల మేజిస్ట్రేట్, తాహసిల్దార్ ఎస్.పోతురాజు, ఉప తాహసిల్దార్ పెదిరెడ్ల శ్రీనివాస్, అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్సై వి.కిషోర్, ఎంపీడీవో గరగా శివరామకృష్ణయ్య, ఈవోపీఆర్డీ జయంతి వెంకట శివరామకృష్ణ, ప్రభుత్వ వైద్యులు ఆర్.వి.వి. సత్యనారాయణ, సర్పంచ్ బందిలి గన్నియ్యమ్మ, ఉప సర్పంచ్ చింతంనీడి కుమార్, శంఖవరం జనసేన గ్రామ సంఘం అధ్యక్షుడు మేకల కృష్ణ, ముగ్గురు కార్యదర్శులు చెన్నమశెట్టి శ్రీరామ చంద్రమూర్తి, కోడూరి శంకరాచార్యులు, సరమర్ల సత్యవెంకట్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టూరిజం హబ్‌గా ఆంధ్రప్రదేశ్

విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించామని పేర్కొన్నారు. 38 విభాగాల్లో టూరిజంకు సంబంధించిన హోటళ్లు, స్పాట్లలో అవార్డులను ప్రదానం చేయనున్నామని స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో మెగా టూరిజం హబ్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

రాష్ట్రంలో 4 ఐకానిక్ టూరిస్ట్ సెంటర్స్ ఏర్పాటు:

రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాజెక్టు రూ. 100 కోట్లకు మించకుండా రూ.250 కోట్లతో శాసి (స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ ) స్కీం ద్వారా నిధులు కేటాయించేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. కేంద్ర అందించే సాయానికి అదనంగా సీఎం, డిప్యూటీ సీఎంల కృషితో మరిన్ని నిధులు కేటాయించేలా ప్రయత్నం చేసి మొత్తం రూ. 400 కోట్లతో రాష్ట్రంలో 4 ఐకానిక్ టూరిస్ట్ సెంటర్స్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మొదటగా నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఎకో టూరిజం, అధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. స్థానికంగా టైగర్ రిజర్వ్ ఉండటం, వాటర్ ఫాల్స్ ఇలా అన్నింటిని కలిపి టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామన్నారు.రెండోది అఖండ గోదావరి పేరుతో కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలను కలుపుకొని మరో ఐకానిక్ టూరిస్ట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. మూడోది బాపట్ల జిల్లాలోని అద్భుతమైన బీచ్ కారిడార్ ను అభివృద్ధి చేస్తామని, సూర్యలంకలో రిసార్ట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. నాలుగవది నంద్యాల జిల్లాలోని సంగమేశ్వరం ప్రాంతాన్ని కూడా ఐకానిక్ సెంటర్ గా మార్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అక్టోబర్ 15వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి సంబంధింత సమగ్ర నివేదిక (డీపీఆర్) పంపించి ఆమోదం తీసుకున్న తర్వాత వెంటనే పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అధ్యాత్మిక కేంద్రాల్లో కొన్ని రోజులపాటు యాత్రికులు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఉదాహరణకు శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దర్శనం చేసుకున్న యాత్రికులు ఒక రోజు సత్రంలో ఉండి తిరిగి వచ్చేస్తున్నారన్నారు. ఒక పూటకే పరిమితమైన టెంపుల్ టూరిజాన్ని రెండు మూడు రోజులు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. శాసీ స్కీం ద్వారా ఒక ప్రాంతానికి యాత్రికులు వెళితే కేవలం దైవ దర్శనమే కాకుండా ఎకో టూరిజం, టైగర్ రిజర్వ్, వాటర్ ఫాల్స్ సైతం సందర్శించే విధంగా సంబంధిత ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. పుణ్యక్షేత్రాల్లో సత్రాలున్నప్పటికీ అవి రెండు మూడు రోజుల పాటు నివాసయోగ్యంగా ఉండేందుకు అనుకూలంగా లేని కారణంగా రిసార్ట్స్ నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

అడ్వంచర్ కేంద్రంగా అరకు, లంబసింగి:

రాష్ట్రంలో ప్రకృతి సౌందర్య ప్రాంతాలను చూపించి పెట్టుబడి దారులను ఆకర్షిస్తున్నామన్నారు. ఓబెరాయ్, మేఫైర్ తదితర సంస్థలను ఆకర్షిస్తున్నామన్నారు. ఇప్పటికే తిరుపతి, గండికోట, పిచ్చుకలంకలో రిసార్ట్స్ ఏర్పాటు చేసేందుకు ఒబెరాయ్ సంస్థ ముందుకొచ్చిందని తెలిపారు. కేంద్ర స్వదేశీ దర్శన్ పథకం ద్వారా అరకు, లంబసింగిని అడ్వంచర్ కేంద్రంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. బొర్రా గుహల్లో మంచి సౌండ్, లైటింగ్ ఏర్పాటు చేసి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దు తామని మంత్రి వివరించారు.బ్లూఫాగ్ బీచ్ గా రుషికొండ బీచ్ ను అభివృద్ధి చేసేందుకు అడుగులు వేస్తున్నా మన్నారు.నీరున్న పర్యాటక ప్రాంతాల్లో వాటర్ స్పోర్ట్స్ ను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నామన్నారు. ప్రసాద్ స్కీం క్రింద (పిలిగ్రమేజ్ రిజువనేషన్ అండ్ స్పిరుచ్యువల్ హెరిటేజ్ అగ్నమంటేషన్ డ్రైవ్) అన్నవరం పుణ్యక్షేత్రాన్నిరూ. 25.32 కోట్ల అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్నదానం కోసం డైనింగ్ హాల్, టాయిలెట్ల ఏర్పాటు, దుస్తులు మార్చుకునే గదులు, ఈ-వెహికల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. సెప్టెంబర్ 3న టెండర్లు పిలవడం జరిగిందన్నారు. తద్వారా అధ్యాత్మిక పర్యాటకానికి బాటలు వేసి అత్యధిక పర్యాటకులు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ ను ప్రకటించామన్నారు. ఆసక్తిగల వారి నుండి ప్రతిపాదనలు స్వీకరిస్తామన్నారు.

శక్తిపీఠాలు, పంచారామాలు కలుపుతూ టెంపుల్ ప్యాకేజీ:

ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) ద్వారా ఏసీ బస్సుల ద్వారా టెంపుల్ ప్యాకేజీ ప్రకటిస్తామన్నారు. టెంపుల్ సర్క్యూట్ లో భాగంగా కాకినాడలోని ప్రధానమైన క్షేత్రాలైన కోరుకొండ, అన్నవరం, అంతర్వేది, వాడపల్లితో పాటు శక్తిపీఠాలు, సామర్లకోట, ద్రాక్షారామం లాంటి పంచారామాలను కలుపుతూ ఏసీ బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్రం కూడా పర్యాటకంపై ప్రత్యేక దృష్టిసారించిందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. లఘు చిత్రాల (షార్ట్ ఫిల్మ్స్) ద్వారా టూరిజం పై ప్రత్యేక అవగాహన కల్పించబోతున్నా మన్నారు.ఇప్పటికే పర్యాటక అభివృద్ధిపై డీపీఆర్ లు సిద్ధం చేశామన్నారు. టూరిజం సర్క్యూట్స్ ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.సోషల్ మీడియాలో రీల్స్ రూపంలో ప్రచారం కల్పిస్తున్నామన్నారు. సినిమాల్లో షూటింగ్ జరిపిన ప్రాంతం పేరును పొందుపర్చాలని కోరుతున్నా మన్నారు. ఉదాహరణకు పుష్ప సినిమా జరిగిన ప్రాంతం షూటింగ్ స్పాట్ గా మారిందన్నారు. రాష్ట్రంలో ఏపీటీడీసీ క్రింద 15 హరితా రిసార్టులున్నాయన్నారు. గతంలో వసతుల లేమి, నిర్వహణ లేని కారణంగా నాశనమయ్యాయన్నారు. వాటిని పునరుద్ధరించే కార్యక్రమానికి ఇప్పటికే శ్రీకారం చుట్టామని త్వరలోనే పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తామన్నారు. చంద్రగిరి పోర్టులో లైట్ అండ్ సౌండ్ షోలు ఏర్పాటు చేశామని, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అందమైన ప్రకృతి సౌందర్యమున్న ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం సరైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో విఫలమైందని మంత్రి అన్నారు. నాటి పర్యాటక శాఖ మంత్రి శాఖపై దృష్టి సారించకుండా విపక్షాన్ని విమర్శించడానికే ప్రాధాన్యతనిచ్చిన కారణంగా అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్ మెంట్ స్కీమ్ క్రింద రాష్ట్రంలోని నాగార్జున సాగర్, అహోబిలం లో ట్రైనింగ్, మార్కెటింగ్, విజిటర్ మేనేజ్ మెంట్, మౌలిక సదుపాయాలు, వాటర్ సప్లై వంటివి ప్రవేశపెట్టి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు.

**దెబ్బతిన్న పర్యాటక ప్రాంతాల్లో పునరుద్ధరణ చర్యలు:** ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో పర్యాటక శాఖ బాగా నష్టపోయిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో కృష్ణా నది మధ్యలో ఉన్న భవానీ ఐలాండ్, బెరంపార్క్ ప్రాంతాలు దెబ్బతిన్నాయని, దాదాపు రూ.12 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాలను పరిశీలించి అంచనా వేసి పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామన్నారు. త్వరితగతిన యథాస్థితికి తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. గొప్ప కవి బోయి భీమన్న జయంతిని నేడు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహిస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఏపీ టూరిజంతో కలిసి పనిచేసేందుకు రేపు వియత్నాం దేశం నుండి ప్రతినిధులు వస్తున్నారన్నారు. వారితో సంభాషించనున్నామన్నారు.

**స్టూడియోలు నిర్మించడానికి ముందుకు వస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం:**

సాంస్కృతిక శాఖలో నాటక రంగంకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. సంగీత నాట్య అకాడమీ ఏర్పాటు చేస్తామన్నారు. సినిమాటోగ్రఫీకి సంబంధించి మంత్రి మాట్లాడుతూ సినీ నిర్మాతలకు ఇటీవలే ఒక లేఖ రాశానని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కువగా షూటింగ్ లు చేస్తున్నారని, పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తెస్తున్నారని అదే క్రమంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరానన్నారు. హైదరాబాద్ తరహా షూటింగ్ లకు అనువుగా స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీరికార్డింగ్ స్టూడియోలు ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ నుండే సినిమాలకు 60 శాతం ఆదాయం వస్తుందన్నారు. సింగిల్ విండో విధానంలో షూటింగ్ లకు పూర్తిస్థాయిలో అనుమతి కల్పిస్తామన్నారు. తదనుగుణంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సినీ నిర్మాతలకు చెప్పినట్లు మంత్రి వెల్లడించారు. స్టూడియోలు నిర్మించడానికి ముందుకు వస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని తెలిపామన్నారు. త్వరలోనే వచ్చి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలుస్తామన్నారు. తెలుగు సినిమాకు తమ సహకారం ఉందని చెప్పేందుకు పెద్ద, చిన్న సినిమాలకు రేట్లు పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ రాష్ట్రంలో అభివృద్ధి చెందేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల పై నిర్ణయం తీసుకున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లా పర్యాటక సంస్థ తరపున కడియపు లంకలో ఉన్న నర్సరీలతో టూరిజం ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామన్నారు. కడియం నర్సరీలో రిసార్ట్ ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. బోటు షికారు ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. 2027లో గోదావరికి పుష్కరాలున్న నేపథ్యంలో రాజమహేంద్రవరాన్ని రివర్ ఫ్రంట్ గా అందంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపడతామన్నారు. అంతరాష్ట్ర ఉద్యోగుల బదిలీలు, ఆస్తుల పంపకంలో సుహృద్భావ వాతావరణంలో సూత్రప్రాయ అంగీకారం వచ్చిందన్నారు. త్వరలోనే ఆచరణలోకి వస్తుందని భావిస్తున్నామన్నారు. పర్యాటక శాఖలో కలుపు మొక్కల ఏరివేత కార్యక్రమం మొదలు పెట్టామని ఉగాది నాటికి నూతనత్వం ఉన్న పర్యాటక శాఖను చూస్తారన్నారు.ఐఆర్ సీటీసీ తో భాగస్వామ్యం అవుతామన్నారు. రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించుకోవాలనే విషయంలో ఆలోచిస్తున్నామన్నారు. నాగార్జున సాగర్ లా పోలవరం భవిష్యత్ లో పర్యాటక కేంద్రంగా మారే అవకాశంగా ఉంది. పట్టిసీమ, పోలవరం ను అనుసంధానించి ఎలా పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న అంశంపై ఆలోచిస్తామన్నారు. తిరుమలలో పవిత్రత, లడ్డూ నాణ్యత కోల్పోయిన అంశాలను ప్రస్తావిస్తూ తిరుమల పవిత్రతను కాపాడుతామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఇప్పటికే కొన్ని ప్రారంభించాం

# ఎడిటర్ వాయిస్

## కశ్మీర్‌లో కొత్త ఆరంభం!

జమ్మూకశ్మీర్‌లో పదేళ్ళ తరువాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 90 స్థానాల్లో, నేడు తొలివిడతలో ప్రజలు 24 మంది ఎమ్మెల్యేలను ఎన్నుకోబోతున్నారు. పిర్ పంజాల్ పర్వత సానువులకు అటూఇటూగా జమ్మూలో మూడు, కశ్మీర్‌లో నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉన్న స్థానాల్లో ఉగ్రవాద దాడుల ప్రమాదం కూడా పొంచివున్నందున బందోబస్తు అధికంగా ఉంది. ఐదేళ్ళ క్రితం ప్రత్యేకప్రతిపత్తినీ, రాష్ట్రహోదానూ కోల్పోయి దేశంలో అతిపిన్నవయసుగల కేంద్రపాలిత ప్రాంతంగా అవతరించిన చోట, సుప్రీంకోర్టు విధించిన గడువు మేరకు జరుగుతున్న ఈ ఎన్నికలను యావత్ ప్రపంచమూ ఆసక్తిగా గమనిస్తున్నది. అప్పట్లో రెండు పార్టీలే చక్రం తిప్పిన వాతావరణం ఇప్పుడు మారిందని, క్షేత్రస్థాయి పరిస్థితుల్లోనూ మార్పువచ్చిందని చాలామంది అంచనా. నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్లలో మార్పుచేర్పులు భారతీయ జనతాపార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా జరిగాయని స్థానికపార్టీలు ఆరోపించిన విషయం తెలిసిందే. వీటికి తోడు, ఎంతోకాలంగా ఈ పార్టీలు ప్రజలతో ప్రత్యక్షసంబంధం లేకుండా ఉండిపోవడం కూడా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయవచ్చు. అబ్దుల్లాలు, ముఫ్తీలు తమ ఉనికి చాటుకోవడానికి ఎన్నడూ లేనంతగా కష్టపడవలసి వస్తున్నదని విశ్లేషకుల వాదన. ప్రత్యేక ప్రతిపత్తి విషయంలో ఒక్కమాటగా ఉన్నా, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీలు ఎన్నికల క్షేత్రంలో వేరుదారుల్లోనే పోతున్నాయి. అబ్దుల్లాల పార్టీ ప్రస్తుతం కాంగ్రెస్‌తో పొత్తులో ఉంది. ఈ కూటమిదే కాస్తంత పైచేయి కావచ్చునని అంటున్నారు. ఈ పార్టీలకంటే బీజేపీకి ఈ ఎన్నికల్లో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఏ మేరకు లబ్ధిచేకూరుతుందా అని అందరూ ఎదురుచూస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే రాష్ట్రహోదా ఖాయమని బీజేపీ గట్టిగా హామీ ఇస్తోంది. మళ్ళీ ప్రత్యేక ప్రతిపత్తి అంటూ ఎవరు హామీ ఇచ్చినా ప్రజలు నమ్మవద్దనీ, అది ఎవరితరమూ కాదని బీజేపీ పెద్దలు గట్టిగా చెబుతున్నారు. ప్రత్యేకప్రతిపత్తిని తిరిగి తెస్తానని నేషనల్ కాన్ఫరెన్స్ చెప్పుకుంటున్నప్పటికీ, కాంగ్రెస్ నేరుగా ఈ మాట అనకుండా రాష్ట్రహోదా విషయంలో మాత్రం గట్టి హామీ ఇస్తోంది. స్థానిక అవసరాలు, ప్రయోజనాలకు అనుగుణంగా కొన్ని స్థానాల్లో ఈ రెండు పార్టీలూ 'ఫ్రెండ్లీ కంటెస్ట్'కు దిగుతున్నాయి కూడా.



ఎడిటర్ : కె. మురళీకుమార్

# కోలాహలంగా "తవ్వా రాజా" ప్యానల్ నామినేషన్లు

- వెయ్యిమందితో భారీ ఊరేగింపు
- హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, నాయకులు, వర్తకులు
- ఏకగ్రీవం దిశగా నేతలు,వర్తక ప్రముఖుల సన్నాహాలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతిష్టాత్మక ది రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో తోటి వర్తకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ఎన్డీయే కూటమి సభ్యులతో కనీవినీ ఎరుగని రీతిలో భారీ ఊరేగింపుతో వెళ్ళి తవ్వారాజా ప్యానల్ సభ్యులు గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. తొలుత నాళం భీమరాజు వీధిలో వెలసిన శ్రీలక్ష్మి సిద్ది వినాయకుడి ఆశీస్సులు తీసుకుని అక్కడి నుంచి ప్రదర్శనగా వెళ్ళి నామినేషన్ పత్రాలను చాంబర్ ఉపాధ్యక్షుడు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి మండవిల్లి శివకు సమర్పించారు. ముఖ్య అతిథులుగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, కూటమి నాయకులు గన్ని కృష్ణ, ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు, అనుశ్రీ సత్యనారాయణ,ఇన్నీసుపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ కోళ్ళ అచ్యుతరామారావు (బాబు), చాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటిసత్యంబాబు,నందెపు శ్రీనివాస్, బూర్లగడ్డ సుబ్బారాయుడు, కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాస్, నక్కా చిట్టిబాబు,వై శ్రీను, యిన్నమూరి రాంబాబు,నిమ్మలపూడి గోవింద్, శెట్టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు. ప్యానల్‌లో అధ్యక్ష పదవికి తవ్వా రాజా, %శ్రీ%రెండు ఉపాధ్యక్ష పదవులకు ఒంటెద్దు సూరిబాబు, ఇయ్యపు మురళీధర్, కార్యదర్శిగా ఆకుల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి పదవికి తోట లక్ష్మినారాయణ (కన్నా), కోశాధికారిగా అల్లంకి నాగేశ్వరరావు (బి10), 15 డైరెక్టర్ పదవులకు భేరూలాల్ జైన్, దొండపాటి జయసింహ, యెక్కల వీర నాగేశ్వరరావు, మండవల్లి సత్యనారాయణమూర్తి, కొండ్రెడ్డి సత్యనారాయణ మూర్తి, మునగ రమేష్, సలాది సుబ్రహ్మణ్యం, తాడి సత్యనారాయణ, యిన్నమూరి ప్రదీప్, ఉప్పులూరి బ్రహ్మాజీ, పామర్ల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, పులవర్తి వీర వెంకటేశ్వరరావు (వెంకటేష్), కుంచే దుర్గాప్రసాద్, కొల్లేపల్లి సుభాష్, గునిశెట్టి విజయ్ కిరణ్, మూడు ట్రస్టు బోర్డు డైరెక్టర్ పదవులకు పచ్చి గోళ్ళ సురేష్, కొయ్యాన కుమారి, గ్రంధి బ్రహ్మానందం(రాజా) నామినేషన్లు వేశారు.

**ఏకగ్రీవానికి సన్నాహాలు :**

కాగా ది రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో అనారోగ్యకరపోటీని నివారించి ఏకగ్రీవం చేసేందుకు కూటమి నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. తవ్వా రాజా ప్యానల్‌లో అన్ని వర్గాల వారు ఉన్నందున నామినేషన్లు వేసినప్పటికీ పోలింగ్ జరగకుండా అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు కూటమి నాయకులు, వర్తక ప్రముఖులు చర్చలు జరుపుతున్నారు.

రాజమండ్రి హైటెక్ బస్ ట్రావెల్స్ ఏజెంట్స్, ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# మహా అన్నసమారాధన

- 6వేలమంది భక్తులు స్వామివారి ప్రసాదం స్వీకరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి హైటెక్ బస్ ట్రావెల్స్ ఏజెంట్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వారి ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి ద్వితీయ వార్షికోత్సవ గణపతి నవ రాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని బుధవారం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద భారీగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనసేన నగర ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ, జనసేన నాయకులు బయ్యపునీడి సూర్య, ఇతర నాయకులు పాల్గొని అన్న సమర్పణ చేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రెసిడెంట్ సతీష్ రాజ్,వైస్ ప్రెసిడెంట్ మురళీ, సెక్రెటరీ గణేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్స రాలుగా యూనియన్ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నా మని, ఊరేగింపు అనంతరం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమారాధనకు సుమారు 6వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహి స్తున్న గణపతి నవ రాత్రి ఉత్సవాలు ప్రతీ సంవత్సరం మరింతగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కమిటీ సభ్యులు జి.నవీన్,కె. వెంకటేష్,ఎన్ ప్రసాద్, నగేష్, మోహన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగురాళ్లపల్లి మంచినీటి సమస్యను పరిష్కరించాలి

## జల జీవన్ మిషన్ పనులపై విచారణ చేపట్టాలి:ఐద్వా డిమాండ్



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామంలో మంచినీటి సమస్య తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణం పరిష్క రించాలని గ్రామ పంచాయతీకి వచ్చిన జలజీవన్ మిషన్ నిధులపై సమీక్ష చేపట్టాలని మహిళా సంఘం (ఐద్వా) అధ్యక్షురాలు మల్లం సుబ్బమ్మ డిమాండ్ చేసింది, గురువారం నాడు ఏడు గురాళ్లపల్లి గ్రామంలోని మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని మహిళలు ఐద్వా అధ్యక్షురాలు మల్లం సుబ్బమ్మ దృష్టికి తీసుకురావడం జరిగినది,అనంతరం మహిళలతో కలిసి గ్రామంలోని మంచినీటి పైప్ లైన్లను పరిశీలించడం జరిగినది పైపులను అన్ని అధ్వానంగా ముక్కలు తెగి అస్తవ్యస్తంగా ఉండడం నీరు వృధాగా నేలపాల్ అవుతుండడం కనిపించింది దీనికి కారణం అధికారులు మరమ్మత్తులు చేయించకపోవడం పైప్లైన్ ద్వారా నీరు రావడంలేదని పరిశీలించడం జరిగినది అనంతరం మహిళలతో మల్లం సుబ్బమ్మ మాట్లాడుతూ ఏడుగురాళ్లపల్లి గ్రామంలో జల జీవన్ మిషన్ మంచినీటి పైప్ లైన్లకు లక్షల రూపాయలు ఖర్చు చేసినా సమస్య పరిష్కారం కాలేదని పనులు జరిగే సందర్భంలో అధికారుల నిర్లక్ష్యం ఫలితంగానే పనులు పూర్తి కాలేదని వచ్చిన నిధులపై పంచాయతీ అధికారులు ఖర్చు వివరాలను ప్రకటించాలని పనులు పూర్తిగా కాకుండా డబ్బులు ఏం చేశారనేది కూడా ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, మంచినీటి సమస్యను పరిష్కరించకపోతే మహిళలతో పంచాయతీ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో ధర్నా చేపడతామని హెచ్చరించడం జరిగినది, ఈ కార్యక్రమంలోమడకం, జానకమ్మ, వాడే, రజిత, పెనుగొండ, తిరుపతమ్మ,ఎడమ,లక్ష్మి, గంటల, పార్వతి తదితరులు పాల్గొన్నారు,

# రాహుల్ గాంధీకి బీజేపీ, మిత్రపక్షాలు బేషరతుగా క్షమాపణ చెప్పాలి



డాక్టర్ టి.కే.విశ్వేశ్వరరెడ్డి
గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నిరసన
పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన డిసీసీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.కే.విశ్వేశ్వరరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ దాని మిత్రపక్షాలు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. భారత పార్లమెంటులో లోక్ సభలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై బిజెపి మరియు దాని మిత్రపక్షమైన శివసేన పార్టీ (షిండే వర్గం) శాసనసభ్యులు సంజయ్ గైక్వాడ్ మరియు బిజెపి నేతలు చేసిన దిగజారుడు వ్యాఖ్యలను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.యస్. షర్మినార్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం అనంతరం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ వారికి మరియు 3వటౌన్ పోలీస్ స్టేషన్ లో రాహుల్ గాంధీ పై తప్పుడు వ్యాఖ్యలు చేసిన వారి పై తగు చర్యలు తీసుకోవలసినదిగా ఫిర్యాదు పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ టి.కె. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని చంపాలని బీజేపీ నాయకులు కామెంట్స్ చేస్తున్నారు,ఇంత దారుణంగా కామెంట్స్ చేస్తున్నా మోడీ ,షాలు పట్టించుకోవడం లేదు. ఇదంతా వారి డైరెక్షన్ లోనే జరుగుతుంది,ఈ దుర్మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.ద్వేష పూరిత మాటలపై వెంటనే చర్యలు తీసుకోవాలి,ఈ దేశంలో ఎవరు తీవ్రవాదులు ?ఏది తీవ్రవాదం ?

ఈ దేశంలో అట్టడుగు వర్గాల వాళ్ళు 90 శాతం మంది ఉన్నారు,వాళ్లకు అభివృద్ధి లో వాట లేదు అని చెప్పడం అని తీవ్రవాదమా ?అందరికీ సమాన అవకాశాలు ఉండాలి అని చెప్పడం తీవ్రవాదమా ?ఏది తీవ్రవాదమో బీజేపీ సమాధానం చెప్పాలి,ఈ దేశానికి స్వాతంత్య్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ,అపుడు త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీ,అన్ని కులాలను, మతాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ,ప్రజల హక్కుల కోసం పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ,అన్ని మతాలకు, కులాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ,ఇలాంటి కాంగ్రెస్ పార్టీ గురించి నీచంగా బీజేపీ మాట్లాడుతుంది,రాహుల్ గాంధీని తీవ్రవాది అంటున్నారు,రాహుల్ అమ్మమ్మ, నాన్న ఇద్దరు తీవ్రవాదుల చేతుల్లో బలి అయ్యారు,ఈ విషయం బీజేపీ కి తెలియదా ?రాహుల్ గాంధీ ఈ దేశంలో ప్రేమను నింపిన నాయకుడు,రాహుల్ గాంధీ పేరు ఉచ్చరించే హక్కు బీజేపీ దాని మిత్రపక్షాలకు కి లేదు,బీజేపీ అంటే మతతత్వ పార్టీ,బీజేపీ మత చిచ్చు పెట్టే పార్టీ,మతాల మధ్య చిచ్చుపెట్టాలి..అందులో చలి కాచుకోవాలి.ఇదే బీజేపీ సిద్ధాంతం, ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం బీజేపీ మత తీవ్రవాది పార్టీ అనడానికి నిదర్శనం కాదా?కేవలం అగ్ర వర్ణాలకు కొమ్ము కాయడం తీవ్రవాదం అనిపించుకోదా? అణగారిన వర్గాలను తొక్కాలని బీజేపీ చూస్తుంది,ఈ దేశంలో రిజర్వేషన్లు గురించి మాట్లాడే హక్కు బీజేపీకి లేదు, బీజేపీ రాహుల్ గాంధీకి భయపడుతుంది,రాహుల్ పాదయాత్రతో ఈ దేశం ప్రజలలో ధైర్యం నింపాడు, బీజేపీ అంటే భారతీయ జూట పార్టీ,రాహుల్ గాంధీ వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరించింది, ఈ దేశంలో బీజేపీ కి మించిన వేర్పాటువాదుల పార్టీ ఇంకోటి ఉందా ?,మసీదుల మీద, చర్చ్‌ల మీద, క్రిస్టియన్లు,ముస్లింల మీద ఉచ కోత కోసిన పార్టీ ఈ బీజేపీ కాదా ? ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం అని చెప్పడం టెర్రరిజం అనరా?ఈ దేశంలో అగ్రవర్ణాల కొమ్ము గాస్తున్నది బీజేపీ కాదా ?కేవలం 10 శాతం మంది మీ తొత్తుల చేతుల్లోనే భారతీయ వ్యాపారం మొత్తం కేంద్రీకృతం కాలేదా?కేంద్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి పోస్టుల్లో ఎంత మంది దళిత, గిరిజనులు ఉన్నారు ?వెనుక బడిన విద్యార్థులకు స్కాలర్ షిప్స్ 40 శాతానికి ఎందుకు తగ్గించారు? ఓబీసీ విద్యార్థుల స్కాలర్ షిప్ లు ఎందుకు 15 శాతానికి తగ్గించారు ?, దళిత మహిళకు ప్రయోజనం చేకూర్చే కేంద్ర పథకాల నిధులను 20 శాతానికి ఎందుకు కోత పెట్టారు ?10 ఏళ్లుగా దేశ వ్యాప్తంగా దళిత గిరిజన మహిళలపై అత్యాచారాలు 15 నుంచి 32 శాతానికి ఎలా పెరిగాయి ?వీటికి బీజేపీ నేతలు దాని మిత్రపక్షాలు సమాధానం చెప్పాలి, బీజేపీ నీ హెచ్చరిస్తున్నం...మర్యాదగా రాహుల్ గాంధీకి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అని నాయకులు,కార్యకర్తలు ప్రశ్ని స్తూ న్నాము అని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ మోతా శారద, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వై ఎ వడియార్, గోపాలపురం ఇన్చార్జ్ కాకర్ల హరిబాబు, దేవరపల్లి మండల ప్రెసిడెంట్ వెలగ రామకృష్ణ, సీతానగరం మండల ప్రెసిడెంట్ నల్లా వీర్రాజు, తూర్పు గోదావరి జిల్లా బీసీ సెల్ సభ్యులు గుత్తికొండ సూరిబాబు, తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ సభ్యులు పాక చిన్నబ్బాయి, కొవ్వూరు టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంధం బాబూజీ, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బిల్డర్ బాబి, కొవ్వూరు మండల ప్రెసిడెంట్ జొన్నకూటి రవికుమార్, అనపర్తి నియోజకవర్గ కన్వీనర్ చీకట్ల వెంకన్నబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్దుల్లా షరీఫ్, కిషోర్ జైన్, అబ్దుల్ జవ్వార్, కాటన్ రవి, బెజవాడ రంగారావు, పాపోలు గంగారావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నేటి నుండి డిస్నీల్యాండ్ ముఖద్వారంతో

# రెహమాన్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం ప్రజలకు పర్యాటక అనుభూతితో పాటు వినోదాన్ని పంచేదుకు రెహమాన్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను గురువారం స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతులమీదుగా ప్రారంభమైంది. తొలుత దీప పూజాదికాలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే ఈ ప్రదేశంలో ఎగ్జిబిషన్ నిర్వహించాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాల వల్ల నిర్వహించలేక పోయారని అన్నారు. ఈ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను ప్రజలందరు సద్వినియొగం చేసు కోవాలన్నారు. నిర్వాహకులు షేక్ అబ్దుల్లా మహమ్మద్ ఖాన్, చింతకాయల దొరబాబు మాట్లాడుతూ 100 రోజుల పాటు కొనసాగే ఈ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ కు రాజమండ్రి నలుమూలల నుంచి వచ్చిన పారిశ్రామికులు తమ ఉత్పత్తులను పరిచయం చేస్తూ 35 స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు ప్రవేశ రుసుము 50 రూపా యలు ఉంటుందని అన్నారు. పోలీసు శాఖ, అగ్నిమాపక, వైద్యారోగ్య, పుర పాలకశాఖల సమన్వయంతో పటిష్ట భద్రత చర్యలు చేపట్టినట్లు వివరించారు. స్టాళ్లలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రతిరోజు మధ్యాహ్నం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు, ఆదివారం మధ్యా హ్నం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జి బిషన్ తెరిచి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఆటవిడుపు కోసం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో జైంట్ విల్,మేరి కొలంబస్,బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, ఇండియన్ టొరాటోరా, ఇటాలియన్ ఐటమ్స్ వంటి ప్రత్యేకమైన ఆట వస్తువులు ఉన్నాయన్నారు.

బెడ్ షీట్స్, బెంగాలీ కాటన్, శారీస్, లక్నో సారీస్, నైటీస్, కాస్మోటిక్, గాజులు అనేకమైన ఆటబొమ్మలు, హ్యాండ్లూమ్స్, హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్, మినీ ట్రైన్స్, అనేక రకాల ఫుడ్ స్టాల్స్ ఎగ్జిబిషన్ లో అందుబాటులో ఉంటాయన్నారు. ఎగ్జిబిషన్ కు వచ్చే ప్రజల కోసం అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.

అర్హులైన వారికి మాత్రమే పశువుల

# మీని గోకులాలు మంజూరు చేయాలి

## - ఆదివాసీ జేఏసీ డిమాండ్



**దేవి పట్నం,విశ్వం వాయిస్ న్యూస్.** నిజంగా అర్హులైన అభ్యర్థులకు మాత్రమే పశువుల మీనీ గోకులాలు మంజూరు చేయాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పశుసంపద కలిగిన రైతులకు పశువుల మినీ గోకులాలు మంజూరు చేస్తామని గత నెల ఆగస్టు 23 తేదీన జరిగిన గ్రామ సభలలో అధికారులు తెలియ జేశారు. అయితే షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 1/59, 1/70,మరియు పీసా చట్టం అమలులో ఉన్నందున పశుసంపద కలిగిన అదివాసులకు మాత్రమే మంజూరు చేయాలని,మైదాన ప్రాంతవాసులకు మంజూరు చేయవద్దని, మరియు ఎటువంటి బినామీ వ్యవస్థ లేకుండా పశుసంపద కలిగిన రైతులు ఉన్నారా లేదని ప్రాథమికంగా నిర్ధారించిన తరువాతనే పశువుల మినీ గోకులాలు మంజూరు చేయాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.

అన్నదానానికి ఆయుర్వేద వైద్యులు

# జమాల్ ఖాన్ 5000 వితరణ




**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** మండలం లో ని కల్లేరు గ్రామానికి చెందిన వినాయక యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్ర మానికి వితరణగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ ఐదువేల రూపాయలను అన్నదానానికి వితరణ అందించడం జరిగింది. ఈ సంద ర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ సర్వమత సౌభ్రాతృత్వం కలిగిన మనదేశంలో అన్ని మతాలు లౌకికంతో కలిసి మెలిసి సోదరభావం ఉండాలని శాంతి సౌఖ్యము ఐక్యతతోనే సాధ్యమవుతాయని ఏ కులమైన ఏ మతమైనా అందరూ సంతోషాలతో ఉం టేనే మానవ జీవితానికి అర్థం పరమార్థం ఉంటుందని ఈ సంద ర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లేరు యూత్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ సెప్టెంబర్/20/2024

www.viswamvoice.com




# సిరిపురంలో 9వ వారం పొలంబడి కార్యక్రమం

## కార్యక్రమంలో పాల్గొన్న మండలం వ్యవసాయ అధికారని బి. జ్యోతి




**ఏలేశ్వర, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం మండలవ్యవసాయ శాఖవారు ఆధ్వర్యంలో సిరిపురం పొలంబడి 9వ వారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు మండలం వ్యవసాయ అధికారని బి. జ్యోతి మాట్లాడతు రైతన్నలకు వరి సాగు చేసే రైతులు వరి లో ఆకు ఎండు తెగులు ,క్రెసక్ దశ, ఆశించినట్లుగా గుర్తించారు. ఈ దశ నారు మడి దశ నుండి నాట్లు వేసిన నెల రోజులవరకు వరి పంటను ఆశిస్తుంది కొన్ని సార్లు నాటిన 30 రోజుల తరువాత కూడా ఈ తెగులు ఆశించవచ్చు. నారు మడిలో ఆకులు అంచులనుండి లోపలివైపుకు నీటి డాగు మచ్చల మాదిరిగా ఏర్పడి క్రమేపీ పసుపు రంగుకు మారతాయితెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు దుబ్బులో కొన్ని పిలకలు గానీ దుబ్బు మొత్తం చనిపోవడం జరుగుతుంది అని దీనిని 'క్రెసెక్' దశ అని పిలుస్తాము. చాలా మంది రైతులు ఈ లక్షణాలను కాండం కుళ్ళు,లేక దుబ్బు కుళ్ళు తెగులు అని పొరపడి, శిలీంద్రనాశినులు పిచికారీ చేయడం వల్ల తెగులు నివారణ జరగకపోగా, సాగు ఖర్చు పెరుగుతుంది అని రైతుల అందరి సమక్షంలో ఆకు ఎండు తెగులు నిర్ధారణ పరీక్ష నిర్వహించడం జరిగింది. ముందుగా ఎండిన ఆకులను ముక్కలుగా కత్తిరించి మంచి నీటితో ఉన్న గాజుగ్లాసులో వేయాలి. అరగంట తరువాత నీటిని గమనించినట్లయితే, తెగులు ఆశించిన భాగాలనుండి బాక్టీరియా నీటిలోకి ప్రవేశించడం వల్ల నీటి గాఢత పెరగడం పసుపు రంగుకు మారడం జరుగుతుంది,ఈ లక్షణాలను బట్టి ఆ పంటను బాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించినట్లుగా గుర్తించాలి. అదే కాండంకుళ్ళు ఆశించిన పిలకలను గమనిస్తే మొదటి కణుపు వద్ద కుళ్ళి, మొక్క చనిపోతుంది. అటువంటి పిలకలను చీల్చి చూస్తే మొదటి కణుపు వద్ద నల్లగా మారుతుంది. బాక్టీరియా ఆకుఎండు తెగులు ఆశించిన మొక్కలో ఇటువంటి కుళ్ళు లక్షణాలు కనిపించకుండానే పిలకలు ఎండి పోతాయి. ఎడతెరపి లేకుండా వర్షాలు పడడం, ఉష్ణోగ్రత్త 22-26 సెంటిగ్రేడ్, అధిక నత్రజని వాడకం, నీడ సోకే ప్రాంతాలు వ్యాధి తీవ్రతను పెంచుతాయి. సాగు నీరు ద్వారా ఒక పొలం నుండి మరొక పొలానికి తెగులు వ్యాపిస్తుంది అని తెలిపారు.ఈ తెగులు నివారణకు సరైన మందులు అందుబాటులో లేవు కనుక, చివరిగా ప్రయత్నంగా తెగులు వ్యాప్తిని కొంతవరకు అరికట్టడానికి లీటరు నీటికి 0.5 - 1.0 గ్రా. స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ , టెట్రాసైక్లిన్ హైడ్రో క్లోరైడ్ (ప్లాన్తోమైసిన్) , కాపర్ హైడ్రాక్సయిడ్ 2 గ్రా. కలిపి వారం పది రోజుల వ్యవధి లో రెండుసార్లు పిచికారీ చేయాలి అని లేదా పకృతి వ్యవసాయ సిబ్బందితోవరి ఆశించే అన్ని తెగులుకుఉల్లిపాయకాషాయ కావలసిన పదార్థాలు ,1.100 నీళ్లు 2.20 కేజీ ఉల్లిపాయ దంచినవి 3.1కేజీ వెల్లుల్లి
4.2 కేజీ వేపాకుల దంచిన ముద్ద 5.1/2 కేజీ పచ్చి మిర్చి ముద్ద 6.1/2 కేజీ పొగాకు కాడలు 1కేజీ చొప్పున మారేడు మారేడు పత్రి, జామ ఆకు,సీతాఫలం ఆకు, కానుగాకు, జిల్లేడు ఆకు దంచిన ముద్దను పొయ్యి మీద నీరు పెట్టి, పై తెలిపిన పదార్థాలు మిశ్రమం మరుగుతున్న నీటి లో వేసి 5 పొంగులు వచ్చే విధానంగా కలుపుతూ ఉల్లిపాయ కాషాయం తయారు చేసుకోవాలి తదుపరి 5 లిటర్ల ఉల్లిపాయ కాషాయం 5లిటర్ల ఆవు ముత్రంలో మిశ్రమం కలుపుకొని ఎకరాకు 10 ట్యాంక్ చొప్పున పిచికారీ చేసుకోవాలి మిగిలిన కషాయాన్ని నెల వరకు నిలవ ఉంచుకోవచ్చు సమయానాసారం రైతులు వినియోగించుకోవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. జ్యోతి, రైతు సేవ కేంద్రం సిబ్బంది,పకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు





## సాయి అన్నప్రసాద శాలకు

# రూ.70,000 విరాళం

**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా, సమాజంలో పది మందికి ఉపయోగపడే పనుల్లో భాగస్వామ్యం పంచుకున్నప్పుడే మనిషి జీవితానికి సార్ధకత చేకూరు తుందన్న మాటల ప్రేరణతో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం శృంగవరం స్థానికులై రాజమండ్రిలో స్థిరపడిన కొండమూరి సూర్య చంద్రరావు, సత్యవతి దంపతులు సమాజ సేవల్లో భాగం పంచుకుంటూ, దేవాలయాల అభివృద్ధిలోనూ తమ వంతు సహకారం అందిస్తూ ఉన్నారు. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలోని శ్రీ దత్తసాయి ఆలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాదశాల నిర్మాణానికి ఈ కొండమూరి సూర్యచంద్రరావు సత్యవతి దంపతులు సంయుక్తంగా రూ. 70,000లను విరాళంగా గురువారం అందించారు. గురువారం సాయినాధునికి ప్రీతికరమైన రోజు కావడంతో కొండమూరి కుటుంబ సభ్యులు సాయినాధుని దర్శించుకుని, పూజల్లో పాల్గొన్నారు. అనంతరం విరాళం అందించారు. ఆపై అన్న సమారాధనలో భక్తులకు ఆహార పదార్థాలను ఈ దంపతులు వడ్డించారు. రూ. 70,000 విరాళం అందించిన ఈ దంపతులకు ఆలయ మర్యాదలతో తొలుత స్వాగతం పలికారు. ఈ దంపతులకు ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండమూరి దంపతులు ఆలయం దగ్గర కూడుకున్న భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాల వల్ల ప్రజల్లో భక్తి భావం పెరగడంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతోందని, ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. అన్న ప్రసాదశాల నిర్మాణానికి విరాళాన్ని అందించిన సూర్యచంద్రరావు, సత్యవతి దంపతులను ఆలయ అభివృద్ధి సంఘం సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. ఈ దంపతులకు మండల కేంద్రం శంఖవరంలో బంధువులు ఉండటంతో వీరు గుడికి అందించిన విరాళం విషయమై స్థానిక మీడియాకు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# ప్రముఖ పుణ్య క్షేత్రంగా ప్రత్తిపాడు శ్రీరామ నామ క్షేత్రం-ఆంధ్రా భద్రాద్రిఆలయం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్తిపాడు జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్ర గిరి కొండపై శ్రీమద్ రామాయణ పీఠం ఆధ్వర్యంలో శ్రీరామ నామ క్షేత్రము ఆంధ్రా భద్రాద్రి ఆలయ స్లాబ్ నిర్మాణ పనులు గురువారం వేద మంత్రాలతో జై శ్రీరామ్ నినాదాలతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భజన సంకీర్తనలు,చెట్టు భజన కీర్తనలు,శ్రీరామ పారాయణం వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి భోజనాలు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వార్తలు రాసి సహకరిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాటు ఆంధ్రా భద్రాద్రి ఆలయ నిర్మాణానికి ఇప్పటివరకు విరాళాలు ఇచ్చి సహకరించిన వారికి గౌరవ అధ్యక్షులు తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ,సూర్య భాస్కర్నేంద్ర స్వామిజీ వేద మంత్రాలతో ఘన సన్మానం చేసారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి సుబ్బారావు మాట్లాడుతూ దాతల సహకారంతోనే ఇప్పటివరకు ఈ నిర్మాణం చేపట్టగలిగామని,త్వరలోనే భద్రాచలంలోని శ్రీరామ క్షేత్రం వలె ప్రత్తిపాడు ఆంధ్ర భద్రాద్రి ఆలయం ప్రముఖ పుణ్యక్షేత్రంగా సిద్ధం చేయడానికి రామభక్తులు అందరూ సహకరించాలని మీడియా ముఖంగా కోరారు.దాతల పేర్లు రామ మందిరంపై శాశ్వతంగా పొందుపరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థల దాత చెలంకూరి భాను,కమిటీ సభ్యులు గోగుల వెంకటేశ్వరరావు,చాట్ల పుష్పారెడ్డి, పత్రి రమణ,రెడ్నం రాజా,గానాల గంగాధర్,నేతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జమాల్ ఖాన్‌ను సన్మానించిన

# మన్యం కవి నూనె రమేష్



**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు మహమ్మద్ జమాల్ ఖాన్ సేవలను ప్రజా ఆదరణను చూసి ప్రముఖ మన్యం కవి నూనె రమేష్ గురువారం జమాల్ ఖాన్ ఆశ్రమానికి వచ్చి శాలువాను కప్పి జమాల్ ఖాన్ సేవలు ఆయన గొప్పతనాన్ని కొనియాడుతూ రాసిన కవిత్వాన్ని బహుకరించి శాలువాతో సన్మానించారు . ఈ సందర్భంగా మన్యం కవి మాట్లాడుతూ కష్టకాలంలో ప్రజలను ఆదుకునే దాన గుణం ఉన్న ఉత్తముడని తన కవిత్వంలో పేర్కొనడం జరిగింది. మన్యం వాసుల మనసును దోచుకున్న ఆయుర్వేద శిఖామణి, అందరి బంధువు అన్నదాత, కన్నీళ్లను తుడిచి కష్టాల సుడిగుండాల నుండి కాపాడే దాన గుణ సంపన్నుడని తన కవిత్వంలో నిక్షిప్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగి ఆయుర్వేదంలో దేశ విదేశాల్లో సేవలు అందించి అందరి మన్ననలను పొందిన వ్యక్తి జమాల్ ఖాన్ అని ఇది జగమెరిగిన సత్యం అని ఈ సందర్భంగా కొనియాడారు. జాతి మతం కులం వంటి ఏవి అతని సేవలకు అడ్డు రావని అందరూ సమానమే అంటూ అన్ని మతాలు కులాలు ఒకటేనని చాటి చెబుతూ అందరినీ కలుపుకొని పోతూ తనదైన శైలిలో ముందుకు నడిచే మహోన్నత వ్యక్తి అని చాటాడు. ఆయుర్వేదమే ఆయుధంగా అన్ని రోగాలను అంతం చేసే మహోన్నత శక్తి కలిగిన వ్యక్తి అని తెలిపారు.

## వజ్రకూటంలో ఇంటి ప్రహారీ

# గోడ కూల్చివేత



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వినాయక నిమజ్జన ఉత్సవానికి మధ్యాహ్నం 11 గంటలకు వెళ్ళి తిరిగి 1 గంటకు ఇంటికి వచ్చే సరికి ఇంటి ప్రహారీ గోడను అక్రమంగా కూల్చేసిన వైనం ఇది. ఇంటి యజమానురాలు ఆగమేఘాల మీద వచ్చి బ్రతిమాలుకున్నా కూల్చివేతను ఆపలేదు. పైగా మొత్తం ఇల్లును జేసీబీతో కూల్చేస్తాం. ఎవరు అడ్డం వస్తారో చూస్తాం అంటూ ఆమెను హెచ్చరించారు. ఇంత జరుగుతున్నా అందరూ వేడుకలా చూసారే తప్ప కూల్చివేత దుర్ఘటనను ఆపలేదు. ఈ సంఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వజ్రకూటం గ్రామంలో బుధవారం జరిగింది. బాధితురాలు కీర్తి రాణి రాత్రి 9 గంటలకు అన్నవరం పోలీసులను ఆశ్రయించారు. తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అంశాలు ఇలా ఉన్నాయి. వ్యవసాయ కూలీ కుటుంబంనకు చెందిన తాను వజ్రకూటం గ్రామం వైఎస్సార్ జగనన్న కాలనీ సర్వే నెంబరు 35/3 లో సెంటున్నర స్థలంలో 6 నెలల క్రితం ఇంటిని నిర్మించుకుని నివాసం ఉంటున్నాం. తాను ఇంటికి, ప్రహారీ గేటుకూ తాళం వేసుకుని స్థానిక వినాయక నిమజ్జనం ఊరేగింపు ఉత్సవాలను తిలకించేందుకు మధ్యాహ్నం వెళ్ళాను. ఒక పక్క నిమజ్జనపు వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తూ ఉండగా అదే సమయంలో నా ఇంటి ప్రహారీ మూడు పక్కల గోడలను అక్రమంగా కూల్చేశారు. నేను 1 గంటకు తిరిగి నా ఇంటికి వచ్చేసరికి స్థానిక కీర్తి రాజు కొడుకు కృష్ణ, కేళంగి నాగేశ్వరరావు కుమారుడు బాబులు కలిసి మా ఇంటి చుట్టు ఉన్న ప్రహారీ గోడను కూల్చేశారు. గునపంతో కృష్ణ పొడుస్తుండగా, బాబు సమ్మెటతో కొట్టి మూడు వైపులా ప్రహారీ గోడను పడగొట్టేసారు. ఎందుకు పడగొట్టారని నేను వారిని అడుగగా ఈ స్థలం మాది అని బదులిచ్చారు. రేపు జేసిబిని తీసుకుని వచ్చి ఇంటిని కూడా కూల్చేస్తాం, ఈ స్థలంలోకి ఎవరు వచ్చినా చంపేస్తామని బెదిరించారని బాదితురాలు కీర్తి రాణి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై అన్నవరం పోలిస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వి.కిషోర్ ను రాత్రి 9.08 గంటలకు "విశ్వం వాయిస్" వివరణ కోరగా, తమకు కీర్తి రాణి నేరుగా ఫిర్యాదు చేశారు అన్నారు. గురువారం ఉదయం విచారణ ప్రారంభిస్తామని వెల్లడించారు.

## తునికాకు కార్మికులు డబ్బులు చెల్లించడంలో

# ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్య వైఖరి



**చింతూరు డివిజన్ విశ్వంవాయిస్ న్యూస్ :** తునికాకు కార్మికులు ఆకు సేకరించి ఐదు నెలలు పూర్తవుతున్న కార్మికుల కష్టానికి తునికాకు డబ్బులు చెల్లించడంలో ఫారెస్ట్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఈ విధానం సరైన పద్ధతి కాదని తక్షణం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్ హెచ్చరించారు. గురువారం నాడు చింతూరు పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఏప్రిల్, మే మాసాలలో పేదలకు ఆదివాసీలకు ఉపాధిగా తునికాకు సేకరణ చేపడతారని ఈ ఏడాది మే మొదటి వారంలో సేకరణ చేపట్టిన కార్మికులకు ప్రభుత్వం నుండి డబ్బులు వచ్చిన కార్మికులకు అందించడంలో ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని ఐదు నెలలు పూర్తికావస్తున్న కార్మికులకు డబ్బు పంపిణీ చేయడం ఎందుకు సాధ్యం కావడం లేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు, తమ అవసరాల కోసం కుటుంబ సభ్యులంతా కలిసి తెల్లవారుజామునే తునికాకు సేకరణకు అడవులకు వెళ్లి పాములను అటవీ జంతువులను ఎదుర్కొని ప్రాణాలను సైతం పణంగా పెట్టి కష్టం చేసిన కార్మికులకు డబ్బులు చెల్లించడం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నేటికి సేకరించిన కల్లాలన్నింటికీ కొంత మాత్రం చెల్లించడం కార్మికులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని కార్మికుల కూలీ వేతనం లను తక్షణమే పంపిణీ చేయాలని నిర్లక్ష్య వైఖరి విడకపోతే కార్మికులతో డివిజన్ ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడి చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల నాయకులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, ఎంపీటీసీ ముర్రం లక్ష్మి,మడివి రాజేష్ పొడియం జాని దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరం మండలంలో గణపతి నవరాత్రి అన్న సమారాధనలో పాల్గొన్న బత్తుల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం లంకూరు, రఘుదేవపురం గ్రామాలలో అత్యంత వైభవంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను రాజానగరం నియోజకవర్గం నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి సందర్శించి స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు స్వయంగా అన్న వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, నిడిగట్ల గ్రామ నాయకులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# సమయస్పూర్తితో హాస్యం పండించడంలో దిట్ట 'రేలంగి'

- గోదావరి గట్టున విగ్రహం ఆవిష్కరణలో పాల్గొనడం తమ అదృష్టం
- పద్మశ్రీ రేలంగి విగ్రహావిష్కరణలో.. మంత్రి దుర్గేష్, ఎంపీ పురందేశ్వరి





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సమయస్పూర్తితో హాస్యం పండించడంలో పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య దిట్ట అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అటువంటి గొప్ప నటుడి విగ్రహావిష్కరణలో పాల్గొనే అదృష్టం తమకు కలిగినందుకు ఆనందంగా ఉందన్నారు. గురువారం స్థానిక గోదావరి గట్టుపై గౌతమి నందనవనం దగ్గర రాజమండ్రి గౌడ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన హాస్యనట చక్రవర్తి రేలంగి నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రేలంగి కి ముందు తర్వాత ఎందరో నటులు వచ్చినప్పటికీ రేలంగికి గల ఉచ్చారణ, హావభావాలు మరెవరికీ రాలేదని ఆయన అన్నారు. మాయాబజార్ సినిమాలో నటనలో సమయ స్పూర్తి కొట్టొచ్చినట్లు కన్పిస్తుందన్నారు.జంపలికడిపంబ అనే డైలాగ్ రేలంగి నుంచే వచ్చిందని ఆయన అన్నారు. పద్మశ్రీ పురస్కారం పొందిన తోలి హాస్య నటుడు రేలంగి అని కొనియాడారు.తాడేపల్లి గూడెంలో రేలంగి చిత్రమందిర్ నిర్మించి తన ఉన్నతికి దోహదం చేసిన కెవి రెడ్డి, సి పుల్లయ్య లాంటి వాళ్ళను ఆహ్వానించి ప్రారంభింప జేయడం ద్వారా కృతజ్ఞత చాటుకున్నారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.ఎన్టీఆర్, ఏ ఎన్ ఆర్, ఎస్వీఆర్, రేలంగి, సూర్యకాంతం వంటి నటీ నటులను కులాలకు అతీతంగా అందరివాళ్లుగా చూడాలన్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ రేలంగి విగ్రహావిష్కరణ లో పాల్గొన్న ఈరోజు మరువలేని రోజుగా పేర్కొన్నారు. తన తండ్రి ఎన్టీఆర్‌కి, రేలంగికి అవినాభావ సంబంధం ఉందన్నారు. ఎన్టీఆర్‌ని రేలంగి బావ అని ఆప్యాయంగా పిలిచేవారని, ఆయన హాస్య చతురత అద్వితీయమని గుర్తుచేసుకున్నారు. తన సోదరుడు హరికృష్ణకు రేలంగి అంటే ఎంతో ఇష్టమన్నారు. తనకు కూతురు లేకపోయినా ఒక అమ్మాయిని పెంచుకుని హరికృష్ణకు ఇచ్చి పెళ్లి చేస్తానని ఎన్టీఆర్ తో రేలంగి తరచూ హాస్యమాడేవారని గుర్తుచేసుకున్నారు. మిస్సమ్మ సినిమాలో ఎన్టీఆర్ , రేలంగి నటనకు సంబంధిచిన డైలాగులను ఎంపీ పురందేశ్వరి ఈసందర్భంగా ప్రస్తావించారు. నటనలో సమయస్పూర్తి, ఉచ్చారణ, హావభావాలు చూపిస్తూ,పాత్రల్లో జీవించిన రేలంగి పద్మశ్రీ అందుకున్న తొలి హాస్యనటుడు కావడం గొప్ప విషయమన్నారు. అటువంటి గొప్ప నటుడి విగ్రహావిష్కరణలో పాల్గొనే భాగ్యం కలిగినందుకు ఆనందంగా ఉందన్నారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ హాస్య నటుడిగా ఎందరినో నవ్వించి, చరిత్రలో నిల్చిపోయిన పద్మశ్రీ రేలంగి విగ్రహాన్ని గోదావరి గట్టున ఆవిష్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పార్టీలకతీతంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గొప్ప హాస్య నటుడైన రేలంగి విగ్రహావిష్కరణలో పాల్గొనే అదృష్టం కలిగినందుకు ఆనందంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ గౌడ శెట్టిబలిజ సంఘం నేతలు వచ్చి విగ్రహా ఏర్పాటుకోసం అడిగిన వెంటనే కలెక్టర్ దృష్టికి తేవడం, ఆమె నాలుగు రోజుల్లోనే అనుమతి ఇవ్వడం జరిగాయని వివరించారు. గౌడ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు రెడ్డి రాజు, గౌరవ అధ్యక్షుడు బుడ్డిగ శ్రీనివాస్, కన్వీనర్స్ గెద్దాడ హరిబాబు, మార్గాని చంటిబాబు, కోశాధికారి కొండేటి భీమారావు, కో కన్వీనర్ అత్తిలి రాజు తదితరులు స్వాగతం పలికారు. అతిధులను సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. అలాగే విగ్రహ రూపశిల్పి రాజకుమార్ వడయార్ ని సత్కరించారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణకుమార్, మార్గాని భరత్ రామ్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్,డా గూడూరి శ్రీనివాస్, డాక్టర్ అనుసూరి పద్మలత, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక దంపతులు,జనసేన సిటీ ఇంచార్జి అత్తి సత్యనారాయణ, పంతం కొండలరావు,బొమ్ముల దత్తు, అశోక్ కుమార్ జైన్,వాసంశెట్టి రాజగోపాల్, అశోక్ కుమార్ గౌడ్,రేలంగి శ్రీదేవి, అల్లు బాబీ, కోడూరి శాంతారాం, తవ్వా రాజా,ఇయ్యపు మురళి, డా అనసూరి పద్మలత, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్, కాలెపు సత్యసాయిరాం, హీరాచంద్ జైన్, నక్కా చిట్టిబాబు,దాలిపర్తి వేమన, అడబాల మరిడయ్య,గౌడ శెట్టిబలిజ సంఘ నాయకులు రేలంగి నాగేశ్వరరావు,మార్గాని సత్యనారాయణ,బుడ్డిగ రవి, గూడూరి రాధిక,రేలంగి శేఖర్, సూరంపూడి శ్రీహరి,గేడి అన్నపూర్ణరాజు,మాట్టా వెంకట రమణ, చిటికెన వెంకటేశ్వరరావు, టి శ్రీనివాస్, ముషిడి శ్రీనివాస్, కాగిత అప్పారావు,రెడ్డి వి ఎస్ శేషగిరిరావు, రేలంగి సూరిబాబు,వీరభద్రరావు, సత్తిబాబు,వీరమళ్ళ గోపీకృష్ణ, ఇంకా వివిధ రంగాల ప్రముఖులు, కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంధుల సమక్షంలో చి.ఆరాధ్య పుట్టినరోజు వేడుక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సి.సి. యమ్.చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చి..ఆరాధ్య మొదటి పుట్టినరోజు వేడుక రాజమండ్రిలోని జియోన్ అంధుల పాఠశాలలో ఘనంగా జరిగింది.పశ్చిమగోదావరి జిల్లా,నరసాపురం మండలం, పెద్దసారవ గ్రామం బల్లి మెరక వాస్తవ్యులు కురమ ఇనిశెట్టి అభిషేక్ కళ్యాణి దంపతుల ముద్దుల కుమార్తె ఆరాధ్య మొదటి పుట్టినరోజు అమ్మమ్మ బండారు కుమారి ఆర్థిక సహాయంతో రాజమండ్రిలోని జియోన్ అంధుల పాఠశాలలోని విద్యార్థి, విద్యార్థులకు భోజనాలు,ఫ్రూట్స్ అందజేశారు. ఈ సందర్భంగా సి.సి.యమ్.చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.ద్వారపూడి శ్రీను చిన్నారి ఆరాధ్య మొదటి పుట్టిన రోజు సి.సి.యమ్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరగడం ఆనందంగా ఉందన్నారు. ఆరాధ్య. అమ్మమ్మ బండారు కుమారి తన ఆర్థిక సహాయం తన మనవరాలి మొదటి పుట్టినరోజు వేడుక అంధులైన పిల్లలు మధ్య జరగడం, భోజనాలు ఫ్రూట్స్ అందించడం మరింత ఆనందం కలిగిందన్నారు. ఆరాధ్య ఆయురారోగ్యాలతో దేవుని కృపలో వర్ధిల్లాలి అని దీవించారు. ఈ కార్యక్రమంలో బెన్నీ మాట్లాడుతూ చిన్నారి ఆరాధ్య మొదటి పుట్టినరోజు మా ఆశ్రమంలో జరగడం చాల ఆనందంగా ఉందన్నారు.మరెన్నో పుట్టినరోజు వేడుకలు ఆ దేవుని దయలో జరుపుకోవాలని దీవించారు డా.ద్వారపూడి శ్రీను,ద్వారపూడి సంతోష్,జియోన్ అంధుల పాఠశాల చైర్మన్ బెన్నీ, టీచర్స్ పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన ప్రజా ఆరోగ్యం పరిశుభ్రతతోనే సాధ్యం




**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాయవరం మండలం చెల్లూరు గ్రామంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో మూడవరోజు పరిసరాల పరిశుభ్రతపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు.పంచాయతీ కార్యదర్శి పి.రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పంచాయతీ వార్డు మెంబర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,మండల మాజీ వైస్ ఎంపీపీ దేవు శ్రీను ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధులు పరిశుభ్రంగా ఉంటే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందన్నారు.అలానే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే మొత్తం సమాజం పరిశుభ్రంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు.పంచాయితీ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది చక్రబాబు,శ్రీను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాలిమూడి పంచాయతీ పరిధిలో పుట్టగొడుగుల్లా అక్రమ కట్టడాలు

- గత పాలకవర్గాల కనుసన్నల్లోనే తతంగం
- షోకాజ్ నోటీసులతో సరిపెట్టిన అధికారులు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామ స్వరాజ్యం కోసం పంచాయతీ పాలకమండళ్ళకు విశేషమైన అధికారాలిస్తే వారేమో ఇరిగేషన్ మరియు పంచాయతీ భూమి అయినా గాని అక్రమ కట్టడాలను జాలిమూడి గ్రామపంచాయతీ నాయకులు ప్రోత్సహించడం పరిపాటిగా మారిందని నేటి కూటమి నాయకులు ఆరోపిస్తున్నారు. అత్యున్నత ప్రజా ప్రతినిధులకు లేని చెక్‌పవర్‌ను సర్పంచ్,ఉప సర్పంచ్‌లకు కట్టబెడితే ప్రజలకు జరిగిన న్యాయం ఏముందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జాలిమూడి పంచాయతీ సర్పంచ్ వ్యవహరిస్తున్న తీరు ఇందుకు నిదర్శనంగా నిలుస్తుందని ప్రతి పక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇక్కడ నిర్మాణ అనుమతుల జారీలో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. పంచాయతీ అనుమతులు లేకుండానే అక్రమ లేఅవుట్లను ఏర్పాటు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గత పాలనలో నాయకులు ఖాళీ స్థలం ఉంటే చాలు నచ్చినవారికి అనుమతులు ఇచ్చేసారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో సర్వే నంబర్లు 9,10,15 లలో భవనము మరియు మతపరమైన కట్టడము మరియు టీ టైం నిర్వహణ చేయుట అనుమతులు లేవని మండల అధికారులు తెలియజేసినప్పటికీ ఈ కట్టడాలు ఏమాత్రం ఆగలేదని పలువురు అంటున్నారు. మూడుసార్లు నోటీసులు జారీ చేయడం జరిగిందని పంచాయతీ సిబ్బంది తెలియచేస్తున్నారు. పంచాయతీ పరిధిలోని రోడ్డు మరియు భవనముల శాఖ రోడ్డు ప్రక్కనగల నీటిపారుదల శాఖ ఏటిగట్టును ఆనుకుని ఉన్న స్థలము సర్వేనెంబర్ 15 లో పోదేటి లక్ష్మయ్య భవనము కట్టడానికి ఎటువంటి అనుమతులు లేవని అధికారులు తెలియజేస్తున్నారు. మొదటి నోటీసు పంపించిన తర్వాత నోటీస్ కు సమాధానం ఇవ్వకుండా కొంతకాలం విరామం ప్రకటించి మరలా అక్రమ కట్టడాల నిర్మాణం చేపట్టారని అధికారులు తెలియజేస్తున్నారు. చట్ట వ్యతిరేకంగా నిర్మించిన కట్టడాలను అక్రమ నిర్మాణాల క్రింద భావించి తొలగించబడునని పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఈ కట్టడాన్ని ఎప్పటికైనా ఈ స్థలాలు మీకు సంక్రమించవని ఈ అక్రమకట్టడదారులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఘర్షణ పూరితంగా వ్యవహరిస్తున్నందున మండల రెవెన్యూ అధికారికి మరియు మండల సర్వేర్ కు తగిన వినతి పత్రాన్ని అందించడం జరిగిందని పంచాయతీ సిబ్బంది తెలియజేస్తున్నారు. ఇదిలా ఉండగా అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు నోటీసులతోనే సరిపెడుతున్నారని మండలంలో గత కొన్నేళ్లుగా జిల్లాస్థాయి,డివిజన్ స్థాయి అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలు పంచాయతీల పరిధిలో అక్రమ కట్టడాలు,పంచాయతీ లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణానికి అనుమతుల జారీలో అవకతవకలు జరుగుతున్నాయని, జిల్లా కలెక్టర్ స్పందించాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ఏది ఏమైనా సీతానగరం మండల వ్యాప్తంగా ఇప్పటికే వందల స్థాయిలో ఏటిగట్టుని ఆనుకొని ఏర్పడిన అక్రమ కట్టడాలను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పరిశోధనలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీ

- అంతరిక్ష పరిశోధనలపై విద్యార్థులకు సెమినార్
- ప్రతి విద్యార్థి నైపుణ్యం ప్రస్తుత ప్రపంచానికి అవసరం



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాయవరం మండలం సోమేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలలో అంతరిక్ష పరిశోధనలపై విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్ రామచంద్రపురం డివైఈవో ఎస్ లక్ష్మీనరసింహ ఫణి, ఎంఈఓ వై సూర్యనారాయణ ఆధ్వర్యంలో సెమినార్ జరిగింది.ఈ సెమినార్ లో విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ పూర్వపు శాస్త్రవేత్త ఏళ్ల శివప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనలో భారత దేశం పాత్ర సాధించిన విజయాలను వివరించారు. విశ్వం భూ చలనాలు చంద్రగ్రహణం అంతరిక్ష రహస్యాలు రాకెట్ ప్రయోగాలు వాటి ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. చంద్రయాన్-3 దిగిన ప్రాంతాన్ని చిత్రాలు గీసి సోదాహరణగా వివరించారు. భూమి 231/2 డిగ్రీలు వంగి భ్రమణం చెందడంలో ఇమిడి ఉన్న రహస్యాన్ని విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రవేత్త శివప్రసాద్ జవాబులు వివరించారు. శాస్త్రవేత్త శివప్రసాద్ చెప్పిన అంశాలను విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. దయామని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నాం

- మహిళల సమస్యలు ఇప్పటి వరకు 670 కేసుల్లో 400 కేసులు పరిష్కరించాం
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి.





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతి మహిళకు పోషకాహారాన్ని అందించడంతో పాటు అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభు త్వం ఒక బృహత్తర కార్యక్రమానికి తీసుకురావడం జరిగిందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్,గజ్జల వెంకటలక్ష్మి పేర్కొన్నారు. గురువారం ఆర్ అండ్ బి అతిధి గృహంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం చర్యలు తీసు కుంటున్నామన్నారు.ప్రతి మహిళకు పోషకాహారాన్ని అం దించడంతో పాటు అవగాహన కల్పిస్తున్నామన్నారు.వరసగా 7 వ ఏడా ది పోషణ మా కార్యక్రమాన్ని నిర్వ హించుకుంటున్నామన్నారు. ప్రతి ఏడాది పోషణ్ "మా "ద్వారా గర్భ వతులకు, బాలింతలకు, యుక్త వయసు బాలికలకు పోషకాహాన్ని అందించడంతోపాటు, సీమంతాలను కూడా జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగు తొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కర్నూలు జిల్లాలో బాలింత లకు గర్భిణీలకు యుక్త వయసు బాలికలకు అవగాహన కార్యక్రమా లు నిర్వహించామన్నారు. అదే విధం గా కడప జిల్లాలో మహిళలకు సం బంధించి వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు పరిశరాలు పరిశు భ్రత, గ్రీనరీపై అవగాహనతో పాటు తగు సూచనలు ఇవ్వడం జరిగిం దన్నారు. జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కమి షన్ సూచనల మేరకు ఉమెన్ ప్రెజ న్స్ లో హెర్బల్ ప్లాంటేషన్ ఏర్పాటు కు చర్యలు చేపట్టడం జరుగుతోంద న్నారు.ముఖ్యంగా కడప, నెల్లూరు, రాజమ హేంద్రవరం జైల్స్ ను పరిశీలించామని అక్కడ పోషణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతొందన్నారు. మహిళా ఖైదీలకు వారి రైట్స్ ప్రకారం ప్రభుత్వం వారికి అందిస్తున్న సేవలు అందుతున్నది లేనిది పరిశీలించమ న్నారు.ఈరోజు రాజమండ్రి జైల్లో కూడా పోషణ మా కార్యక్రమాన్ని ని ర్వహించడం జరిగిందన్నారు. ఇక్కడ వున్న మహిళా ఖైదీలు పరివార్తన చెందేలా వారు చేసిన తప్పులు సరి దిద్దుకోనెలా వారి జీవన విధానంలో మార్పులు రావాలని కౌన్సిలింగ్ ఇ వ్వడం జరుగుతుందన్నారు. వారి ఆరోగ్య రీత్యా వివిధ విభాలకు చెం దిన వైద్యులను రప్పించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అం దించడం జరిగిందన్నారు. అదేవిధం గా వారికి సంబంధించి టాయిలెట్స్, లైబ్రరీ లను పరిశీలించామన్నారు. జైల్లో శిక్షలు అనుభవిస్తున్న మహిళా ఖైదీలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించే దిశగా పోషణ్ మా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమ న్నారు. జైలు వాతావరణాన్ని వారు పరివర్తన చెంది ఆధ్యాత్మిక క్షేత్రంగా వారి ఆశ్రమాన్ని కల్పించే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నాయని పేర్కొన్నారు.మహిళల సమస్యలు ఇప్పటి వరకు 670 కేసుల్లో 400 కేసులు పరిష్క రించడం జరిగిందన్నారు. మహిళా లైంగిక వేధింపులకు గురి చేస్తే వారి పై చట్టపరంగా కఠిన చర్యలు చేప డతామని తెలిపారు. డ్రగ్స్ మద్యా న్ని అరికడితే మహిళలపై అత్యాచా రాలు జరగవు అని తెలిపారు. మ హిళలపై అత్యాచారాలు జరగకుం డా అరికట్టేందుకు కట్టగట్టుమైన చర్యలు తీసుకుంటున్నామని తెలి పారు. గర్భవతులకు, బాలింతలకు, యుక్త వయసున్న మహిళలకు పోష కాహార విలువల గురించి వివరించ డం జరుగుతోందని అన్నారు.మహిళలు, పిల్లలపై జరిగే అత్యా చారాలు, మానసిక వత్తిడి పెంచడం వంటి కేసులు ప్రతినెల 60 నుంచి 80 వరకు ఉంటుంనాయన్నారు. జూన్, జులై మాసం లో అయితే 90 కేసులు కుడా నమోదు అయ్యాయన్నారు. ముఖ్యంగా ఫోక్సో కేసులు నమోద య్యాయని, వాటిని సోషల్ మీడి యాలో కాని టి.వి చానల్స్ లో గాని చూసిన వెంటనే సుమోటా గా స్వీక రించి ఎస్పీలకు సిఫార్స్ చేయడం జరుగుతుందన్నారు. కుటుంబాలలో మహిళలు వరకట్నం వేధింపులకు ఎలా గురవుతున్నారో,మహిళా ఉద్యోగులు కూడా వారు పని చేసే ప్రదేశాల్లో అంతే ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారన్నారు. వీరందరినీ దృష్టిలో మహిళా కమిషన్ రాబోయే రోజుల్లో యాక్టు చర్యలు చేపట్టనున్నదన్నారు.ఈ కార్యక్రమం లో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పిడి, కే విజయ కుమారి, సెంట్రల్ జైలు సూపరింటెం డెంట్ డిఎస్పి, వసంతకుమారి,ఉమెన్స్ కమిషన్ లీగల్ కౌన్సిలిస్ట్ ఏ పూజిత, పిఎస్ ఉమెన్స్ కమిషన్ వి.నాగమణి, సూపరింటెండెంట్, పి మాధవీలత, వైద్యులు పి. శిరీష,కే ఝాన్సీ పద్మ,ఎన్ అన్నపూర్ణ, సిడిపివోలు సిహెచ్ వి నరసమ్మ,ఎం నాగమణి తదితరులు పాల్గొన్నారు

# గాయాలపాలైన బాలుడి వైద్యానికి ఆర్థిక సహాయం

**- సి.సి.యమ్.చారిటబుల్ ట్రస్టు అందజేత**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సి.సి.యమ్. చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సహాయంతో వేడినీటిలో పడి గాయాలు అయిన బాలుడికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, కలివేరు దగ్గర, జంగన్నపల్లి గ్రామ వాస్తవ్యులు కారం సాంబయ్య, నాగమణి దంపతుల కుమారుడు సాయి వరుణ్ వయస్సు 5 సం. బాలుడు ఈ నెల 15న వేడినీటిలో వెనకనుండి పడిపోయాడు. మోకాళ్ళ పైనుండి నడుం వరకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ విషయం ట్రస్టు సభ్యులు పాస్టర్ మోషేపాల్ ద్వారా తెలుసుకున్న సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా.ద్వారపూడి శ్రీను వీడియో కాల్ ద్వారా పరిస్థితిని తెలుకుని, తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. భద్రాచలంలో ఉన్న ట్రస్టు సభ్యులు ద్వారా ట్రీట్మెంట్ నిమిత్తం ఆర్థిక సహాయం చేయమని తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ మోషే పాల్, పాస్టర్ ఇస్సాకు, పాస్టర్ ఇశ్రాయేలు, పాస్టర్ రాజేష్ తదితరులు వెళ్ళి ట్రస్టు తరుపున ట్రీట్మెంట్ నిమిత్తం ఆర్థిక సహాయం సాయి వరుణ్ తలిదండ్రులకు అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో సహాకరించిన అందరికి డా.ద్వారపూడి శ్రీను ట్రస్టు తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఉచిత ఇసుక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన ఉచిత ఇసుక విధానం అమలులో భాగంగా వినియోగదారులు ఆన్ లైన్ బుకింగ్ ద్వారా మరింత సౌలభ్యంతో ఇసుక పొందేందుకు రూపొందించిన ఆంధ్రప్రదేశ్ సాండ్ మేనేజ్మెంట్ పోర్టల్ ను రాష్ట్ర ముఖ్యమంతి నారా చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం అమరావతి నుండి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎంఎల్సీ కర్రి పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, గనుల శాఖ డిడి ఈ.నర్సింహారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వినియోగదారులకు పారదర్శకంగా, త్వరితగతిన ఇసుక అందించేందుకు ఈ యూజర్ ఫ్రెండ్లీ ఆన్ లైన్ పోర్టల్ దోహదం చేయగలదని తెలిపారు. ప్రజల అవసరాల మేరకు ఇసుక వనరులను అందుబాటులోకి తేవడంతో బాటు, ఇసుక త్రవ్వకం, రవాణ చార్జీలను వీలైనంత కనిష్ట స్థాయికి నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన జిల్లా కలెక్టర్లకు సూచించారు. అలాగే జిపిఎస్ ట్రాకింగ్, సిసి కెమేరాలు, డ్రోన్లు వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలతో ఇసుక అక్రమాలను పూర్తిగా అరికట్టాలని కోరారు. ఇసుక బుకింగ్ కు సంబంధించి వినియోగదారులకు సమాచారం అందించడం, సందేహాల నివృత్తి చేయడం కొసం రాష్ట్ర స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ సేవలు అందిస్తుందని, అదే తరహాలో జిల్లా స్థాయిలో వినియోగదారుల కొరకు ఫెసిలిటేషన్ కేంద్రాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రితో బాటు రాష్ట్ర ఎక్సైజ్, గనులు భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా స్థాయి శాండ్ కమిటీ వినియోగదారుల సమాచారం, ఇసుక రవాణా వాహనదారులకు సూచనలు తదితర అంశాలతో ప్రచురించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉచిత ఇసుక విధానం, ఆన్‌లైన్ సాండ్ బుకిండ్ పోర్టల్ సేవల గురించి విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# అక్రమ మట్టి , ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు

**- చట్టాలు ఎవరికి చుట్టాలు కావంటున్న తహాశీల్దార్ పృథ్వీ**
**- ఎటపాక మండలంలో అక్రమార్కులపై ఉక్కుపాదం...?**
**- అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశాలతో చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ సూచనల మేరకు ఎటపాక మండల కేంద్రంలో తహాశీల్దార్ పృథ్వీ పర్యవేక్షణలో రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటపాక మండలంలో చెరువుల నిర్మాణం పేరిట గానీ, ప్రభుత్వ భూముల్లో, రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో గానీ, ఎవరైనా అక్రమంగా మట్టిని, అలాగే గుండాల స్టాక్ పాయింట్ నుండి ఇసుకను కొనుగోలు చేసి వేరే ప్రదేశాల్లో డంపు చేసి తెలంగాణకు తరలించి అమ్మకాలు సాగిస్తే మాత్రం ఊరుకోబోమని ఎంతటి వారైనా చట్ట విరుద్ధమైన పనులు చేస్తే క్షమించబోమని ఎటపాక తహాశీల్దార్ పృథ్వీ హెచ్చరించారు. గుండాల ఇసుక పాయింట్ పూర్తిగా పోలీస్ శాఖ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సీసీటీవీ పర్యవేక్షణలో ఉందని, గృహ అవసరాలకు లబ్ధిదారులు ఇసుకను నిర్దిష్ట సమయాల్లోనే కొనుగోలు చేయడానికి అనుమతిస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇక నుండి ఇసుక తరలించే వాహనాలు ప్రభుత్వ వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకోవాలని అటువంటి వాహనాలకు మాత్రమే ఇసుక తరలించడానికి అనుమతిస్తామని తెలియజేశారు. ఆంధ్ర పరిధిలో అమల్లో ఉన్న ఆధార్ కార్డుతో ఇసుక కొనుగోలు విషయంలో మండలంలో పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో లబ్ధిదారులకు గృహ అవసరాలకు నిజంగానే అవసరత ఉందా లేదా అనే విషయంపై కూడా లబ్ధిదారుని ఇంటి వద్ద తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇలా కాకుండా ఆంధ్ర ఆధార్ కార్డుతో ఇసుక కొనుగోలు చేసి తెలంగాణకు రవాణా చేస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి పనులకు పాల్పడిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. చట్టాలు ఎవరికి చుట్టాలు కావని చట్టం ముందు అందరూ సమానమేనని , మండలంలో అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు ఏమైనా చేపట్టిన కూడా తక్షణమే కూల్చివేయడం జరుగుతుందని తహాశీల్దార్ పృథ్వీ పేర్కొన్నారు.

# 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**- బాధిత కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలి**
**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**



**భద్రాద్రికొత్తగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ :** సెప్టెంబర్ 28న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాదులతో జరిగిన సమీక్షా సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్‌లో రాజీ పడటం వలన కక్షిదారులకు సమయము, డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గతంలో కంటే ఈసారి ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఇన్సూరెన్స్ కంపెనీకి సంబంధించి సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, ఎస్.వి.రామారావు, జి.రామచంద్రరెడ్డి, అనుబ్రోలు రాంప్రసాదరావు, భాగం మాధవరావు, ఆర్.విజయ్ కుమార్, మెండు రాజమల్లు, పి.నాగేశ్వరరావు, చిరంజీవిరావు, బి.దేవదాస్, అంబటి రమేష్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవలో యువత భాగస్వాములు కావాలి

**- పీఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన నగరపాలక అధికారులు**




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు.. మన చుట్టు పక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రతకూ ప్రాధాన్యమివ్వాలని, అది అందరి బాధ్యత అని, ముఖ్యంగా యువతకు ఇలాంటి విషయాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి వారిలో అవేర్‌నెస్ కల్పించాలని కాకినాడ నగరపాలక సంస్థ ఈఈ మాధవి, ఎంహెచ్ఓ పృథ్వీచరణ్ అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉదయం స్థానిక పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వభావ స్వచ్ఛత%-% సంస్కార స్వచ్ఛత పేరుతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ప్రభుత్వ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య పనుల నిర్వహణ వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల లక్ష్యాన్ని, ఈ కార్యక్రమం నిర్వహణ గురించి ఈఈ మాధవి, ఎంహెచ్ఓ పృథ్వీచరణ్ విద్యార్థులకు వివరించారు. పరిసరాల పరిశుభ్రతను పాటిస్తామని, పారిశుధ్య మెరుగుకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పీఆర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కార్యదర్శి ఏసుబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, నగరపాలక సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# పార్లమెంట్ హాలులో ఏచూరి విగ్రహం ఏర్పాటు చేయాలి

**- కాకినాడ జిల్లాలో నెలకొల్పే విమానాశ్రయంకు సీతారాం పేరు పెట్టాలి..**
**- కాకినాడసంస్మరణ సభలో ఘన నివాళులర్పించిన పౌరప్రముఖులు**






**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ ఆత్మబంధువు సి పి ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్య సభ సభ్యులు ఏచూరి సీతారాం సంస్మరణ సభ కలెక్టర్ కార్యాలయం రోడ్ లోని రెవిన్యూ ఎంప్లాయీస్ కార్యాలయం ముద్దాడ రవి చంద్ర భవన్ మీటింగ్ హాలులో జరిగింది. పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతారాం ఏచూరి జాతీయ సమగ్రతకు ప్రతీకగా ప్రజాస్వామ్య ప్రగతికి వారధిగా వామ పక్షాల ఉద్యమ సారథిగా యువతరాలకు ఆదర్శంగా నిలిచిన సువర్ణ జీవితమని సభ నివాళులర్పించింది. సీతారాం కాంస్య విగ్ర హాన్ని పార్లమెంట్ హాలు లో ఏర్పాటు చేసి కాకి నాడ జిల్లాలో నెలకొల్పే విమానాశ్రయానికి నామకరణం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ సభ తీర్మానం చేసింది.

## నగరంలో క్లాప్ వాహనాలు నడిపించాలి

**- సిఐటియు ఆధ్వర్యంలో అధికారులకు డ్రైవర్ల విన్నపము**
**- ఎంహెచ్ఓ హామీ పట్ల హర్షం వ్యక్తం చేసిన డ్రైవర్స్**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలో గల క్లాప్ వాహనాల నడిపించాలని, డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని బుధవారం సాయంత్రం సిఐటియు ఆధ్వర్యంలో క్లాప్ వాహన డ్రైవర్స్ నగర పాలక సంస్థ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సమయంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వి చరణ్ జోక్యం చేసుకుని సిఐటియు నాయకులు పలివెల వీరబాబు తో ఫోన్ లో మాట్లాడారు. క్లాప్ వాహన కాంట్రాక్టర్స్ కి అర్బన్ లోకల్ బాడీస్ ద్వారా బిల్లులు చెల్లించాలని ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చాయన్నారు. వాహనాలు త్వరలోనే వర్కింగ్ లోకి తీసుకుని వస్తామని, డ్రైవర్స్ ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ క్లాప్ వాహనాలు ప్రతి నిత్యం నగరంలో తడిచెత్త పొడిచెత్త సేకరణలో కీలక పాత్ర పోషిస్తున్న సంగతి అందరికి తెలిసిందే అన్నారు. క్లాప్ వాహన డ్రైవర్స్ కి కనీస వేతనాలు అమలు కాకపోయినా, జీతాలు సకాలంలో అందకపోయినా, నగర పాలక సంస్థ మీద నమ్మకంతో, ఎప్పటికైనా మంచి జరుగుతుందనే ఆశతో విధులు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1 నుండి 4 రోజులపాటు 34 పెట్రోల్ వాహనాలు నిలిపి వేసారని, 5 వ తేదీ నుండి 75 గ్యాస్ వాహనాలు నిలిపి వేయడం జరిగిందన్నారు. కాంట్రాక్టు సంస్థ వారిని అడిగితే జనవరి నుండి ప్రభుత్వం నుండి తమకు బిల్లులు రావాల్సి ఉందని చెబుతున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి క్లాప్ వాహనాలు నడిపించాలని కోరుతున్నామన్నారు. క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ నాయకుడు ఇస్మాయిల్ మాట్లాడుతూ తమ ఉపాధి కొనసాగే విధంగా ప్రభుత్వం, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఎంహెచ్ఓ స్పందన పట్ల సిఐటియు క్లాప్ వాహన డ్రైవర్స్ తరపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకట రమణ, క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ నాయకులు భద్ర, కొండబాబు, శివశంకర్, గంగాధర్, శ్రీనివాస్, సంతోష్, విక్టర్, పూర్ణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాలు గారే నాకు ఆదర్శం..

**గాయకుడు హనుమాన్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణం కొంకాపల్లి ప్రాంతానికి చెందిన వర్ధమాన గాయకుడు చవటపల్లి హనుమాన్ అమలాపురం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు తాను సాఫ్ట్వేర్ ఉద్యోగ పని చేస్తూ. గాయకుడిగా తెలుగు.తమిళ్ హిందీ. మలయాళం భాషలలో పాటలు పాడడం జరిగిందని అన్నారు. దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం తనుకు ఆదర్శం అని అన్నారు. ఆయన సినిమాలలో పాడిన పాటలను ఆహుతులను అలరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు హనుమాన్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొలకోటి రంగారావు. ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ. పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# విజయవాడలో ఫైబర్ నెట్ ఆపరేటర్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గం





**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల మోహన్ దాస్ ఫంక్షన్ హాల్ నందు 'ఫైబర్ నెట్ ఆపరేటర్స్ ఫెడరేషన్ యొక్క రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో ముఖ్య ఎన్నికల పరిశీలకులు జగ్గంపేట చెందిన శ్రీ అడపా వెంకటరావు గారి ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి & జిల్లా స్థాయి కన్వీనర్స్‌ని నామినేట్ చెయ్యడం తో పాటు కొత్త రాష్ట్ర స్థాయి కార్యవర్గం ఎంపిక జరిగింది, 2024-29 కాలపరిమితి కి నూతన అధ్యక్షులుగా కాకినాడకు చెందిన బందారు కృష్ణమూర్తి (తుని కృష్ణ) ఉపాధ్యక్షుల్గా కర్నూల్‌కు చెందిన అచ్చుకట్ల అహమద్ ఆలీ, ప్రధాన కార్యదర్శి గా గుంటూరు జిల్లా కు చెందిన బోయపాటి వెంకట శివ ప్రసాద్ రావు, సంయుక్త కార్యదర్శి గా చింతపల్లి కి చెందిన రమేష్ చౌదరి, కోశాధికారి గా సామర్లకోట కు చెందిన మల్లిపూడి వీర వెంకట శ్రీనివాస్, కో ఆర్డినేటర్ గా విశాఖపట్నం చెందిన రాపర్తి అప్పలరాజు మొదలగున్నవారు ఎకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు,అనంతరం కేబుల్ ఇండస్ట్రీ సంభందించిన కీలక అంశాలపై చర్చ మరియు తీర్మానాలు, ఫోఫ్ సంఘ్ బలోపేతానికి నిర్ణయాలు తీసుకోవడమైనది.

**తీర్మానాలు :**

1) ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య సమాచార వారధి గా సేవలందిస్తున్న కేబుల్ ఆపరేటర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే తగిన గుర్తింపు కలుగజేయ్యాలి మరియు వారి వ్యాపారాలకు చట్టబద్దత కల్పించాలి.

2) కోవిడ్ పీరియడ్ ఎస్సెంసిల్ సర్వీస్ లో కేంద్ర ప్రభుత్వం చే గుర్తించబడిన మా కేబుల్ వ్యవస్థ లో ప్రతి ఒక్కరికి ?50 లక్షల రూపాయల ఉచిత ప్రమాద / జీవిత భీమా సౌకర్యం (కోవిడ్ కాలంలో అత్యవసర సేవా విభాగంలో మరణించినవార్కి ఇవ్వబడినది) వెంటనే కల్పించాలి.

3) ఈ కమ్యూనికేషన్ రంగంలో వేలాది మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి తో కేబుల్ ఆపరేటర్లు గా మారి లక్షలాది రూపాయలను వెచ్చించి కమ్యూనికేషన్ నెట్వర్క్ నిమిత్తం రోడ్లపై పరిచిన ఆర్ .ఎఫ్ %ఁ% ఓ ఎఫ్ సి కేబుల్ వైర్లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి.

4) ప్రతి ఇంటికి ఫైబర్ కేబుల్ వేసి రాష్ట్రంలో ఇంటర్నెట్ డెన్సిటీ పెంపొందించేందుకు అవసరమైయ్యే యంత్ర సామాగ్రి, ఫైబర్ కేబుల్ కొనుగోలు కు బ్యాంకు లోన్ సౌకర్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలి

5) ఈ కమ్యూనికేషన్ రంగానికి మూలాస్థంభమైన కేబుల్ ఆపరేటర్ల వ్యవస్థ కు కేంద్ర ప్రభుత్వ ఎం ఐ బి ( మినిస్ట్రీ అఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్కాస్టింగ్ ) సంస్థ వారిచే వివిధ టెలికాం, ఐ ఎస్ పి కంపెనీలకు కల్పిస్తున్న ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్టేటస్ ను కల్పించి సంబంధిత సౌకర్యాలను నామ మాత్రపు ధరలకు ఈ వ్యవస్థకు అందించాలి.

6) సామాన్య ప్రజానీకానికి అందుబాటులో తక్కువ నెలసరి రుసుముకే కేబుల్ టెలికాం ఇంటర్నెట్ సర్వీసెస్ ను కలిపి ట్రిపుల్ ప్లే టెక్నాలజీ లో సేవలందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ కి అవసరమైయ్యే లక్షలాది ఐ పి టి వి సి .పి .ఈ సెట్ టాప్ బాక్స్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ ఆపరేటర్స్ ద్వారా రాష్ట్ర ప్రజలకు సత్వారమే అందించాలి.

7) ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ ఆపరేటర్ల పాలిట శాపంగా ఆపరేటర్ల నెత్తి న గుది బండగా మారిన కాలం చెల్లిన ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ సెట్ టాప్ బాక్స్ లపై విధిస్తున్న 59/- రెంటల్ చార్జెస్ ను తక్షణమే తీసివేయ్యాలి.

8) ప్రస్తుతం అస్తవ్యస్థముగా నున్న నెట్వర్క్ వ్యవస్థ గాడిలో పెట్టేలా సంస్థ ఆపరేటర్స్‌తో ఒక డెవలప్మెంట్ కమిటీ వేసి పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చెయ్యాలి.

9) కరెంటు స్థంభలపై ఉంటున్న కేబుల్ వైర్లపై సరైన విధివిధానాలు లేకుండా వివిధ ప్రాంతలలో వివిధ రకాలుగా ఇప్పటి వరుకు విధ్యుత్ శాఖ వారు కేబుల్ వ్యవస్థపై విధించిన పోల్ టాక్స్‌లను తక్షణమే రద్దు చేస్తూ ఆంధ్ర రాష్ట్ర కమ్యూనికేషన్ రంగ అభివృద్ధికి ఒక నిర్ధిష్టమైన సమగ్ర విధానం రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖతో కేబుల్ ఆపరేటర్ల సంఘాల ప్రతినిధులను కలిపి ఒక కమిటీ వేసి వారి సమిష్టి నిర్ణయంతో ముందుకు వెళ్ళాలి.

10) ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన బీబీఎన్ ఎల్ ద్వారా పల్లెపల్లెకు ఇంటర్నెట్‌ను ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ ఆపరేటర్ ద్వారా అందించే కార్యక్రమాన్ని తక్షణమే ప్రారంభించాలి. ఇత్యాది తీర్మానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఫోఫ్ తరుపున పంపించి వాటి అమలుకు కృషి చెయ్యాలని నిర్ణయించుకోవడమైనది.

# ఉచిత ఇసుక పాలసీ విధానం..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉచిత ఇసుక పాలసీ ని ఎటువంటి ఫిర్యాదుల కు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా యూజర్ ఫ్రెండ్లీ గవర్న మెంట్ మాదిరిగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లుకు సూచిం చారు. గురువారం అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇసుక నిర్వహణ వ్యవస్థపై నూతనంగా రూపొందించిన ఆన్లైన్ వెబ్ పోర్టల్ ను ఆయన లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక పాలసీలో కేవలం లోడింగ్, ఇసుక త్రవ్వకాలు, ఖర్చు రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయడం జరుగుతో%శీ%దన్నారు. ఆధునిక సాంకేతికతను జోడించి సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాలు ఐవిఆ ర్ఎస్ జిపిఎస్ కోఆర్డినేట్స్ ట్రాకింగ్ పర్యవేక్షణ వ్యవస్థల ను పటిష్టం చేయడం జరిగిందని అదేవిధంగా వినియోగ దారులకు ఆన్లైన్లో నేరుగా బుక్ చేసుకునే అవకాశం ఉన్నదని ఆన్లైన్లో బుక్ చేసుకునే విధానం తెలి యనప్పుడు సమీప గ్రామ సచివాలయంలో ఇసుకను బుక్ చేసుకోవ చ్చని ఆయన తెలిపారు. రోజువారీగా యార్డులు రీచ్ లలో ఎంత మేరకు ఇసుకను సరఫరా చేయ డం జరుగుతుందో ముం దుగా ఆన్లైన్లో పొందుపర చడం జరుగు తుందని దానిలో 30% ఇసుకను గ్రామ సచివాలయం ద్వారా బుక్ చేసుకునే వెసులు బాటు ఉందన్నారు. అదేవిధంగా వినియోగదారులు నేరుగా ఆన్లైన్ బుక్ చేసుకునే అవకాశం కల్పించారన్నారు. ఉచిత ఇసుక నిర్వహణ వ్యవస్థను అత్యంత పారదర్శకంగా యూజర్ ఫ్రెండ్లీ గవర్నెన్స్ విధానం లో అమలు చేస్తూ ఏ ఒక్క ఫిర్యాదు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాం గం పై ఉందని ఆయన స్పష్టం చేశారు అక్టోబర్ 15 నుండి పూర్తిస్థాయిలో యార్డులలో రీచ్ లలో ఇసుక అందుబాటులోకి రానున్నదని డిమాండ్ సరఫరా సమతుల్యత పాటిస్తూ ఎక్కడ ఇసుక కొరత మాట వినపడ కుండా అధికారులు ప్రత్యేక చొరవ చూపాల న్నారు. నిజమైన వినియోగదారుల ప్రయోజనాల ను కాపాడే దిశగా కేవలం నిర్వహణ రవాణా లోడిం గ్ చార్జీలు చెల్లించే ఉచిత ఇసుక నిర్వ హణ వ్యవస్థ ప్రవేశ పెట్టడం జరిగింద న్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా చాలామందికి ఉపాధి కల్పించే నిర్మాణ రంగానికి ఇసుక ప్రాథమిక అవసరమని ఇసుక ధర ను సహేతుకమైన నియంత్రణలో ఉంచకపోతే, నిరుద్యోగం, భవన నిర్మాణ కార్యకలాపాలకు నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయన్నారు. అందు వల్ల ఇసుకను వినియోగ దారులకు సరసమైన ధరకు అందుబాటులో ఉండేలా చూడటం ప్రభుత్వం బాధ్యతగా తీసుకున్నదన్నారు. సాంకేతికత ఆధారితంగా విని యోగదారు స్నేహపూర్వకంగా పారదర్శకంగా, బుకింగ్ సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి సవరించిన ఉచిత ఇసుక పాలసీ మార్గదర్శకాలను ప్రవేశపెట్టిందన్నారు. వినియోగదారులకు ఇసుక, రవాణాను సులభతరం చేయడం, కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం. విజిలెన్స్ మెకానిజం పటిష్టం. చేయడం జరిగిందన్నారు ఆన్లైన్ లో అన్ని ప్రక్రియల ను సులభతరం చేయడానికి ఆన్లైన్ పోర్టల్ ఏపీ ఇసుక నిర్వ హణ వ్యవస్థ అభివృద్ధి చేయబడింద న్నారు. ఇసుక నిర్వహణ వ్యవస్థ అనేది ఉచిత ఇసుక విధానంలో భాగంగా గనులు & భూగర్భ శాఖ నేతృత్వం లోని ఉచిత ఇసుక పంపిణీకి ప్రభుత్వ నిబద్ధతకు మద్దతునిస్తూ, నిర్వహణ ఖర్చులు, చట్టబద్ధమైన రుసుములకు పరిమిత మైన ఛార్జీలతో, ప్రజలకు తక్కువ ధరకే ఇసుకను అందుబాటులో ఉంచేలా ఈ పోర్టల్ రూపొందించబడిందన్నారు స్టాక్ పాయింట్లలో ఇసుక లభ్యతపై నిజమైన సమాచారాన్ని అందిస్తుందన్నారు. వినియో గదారులను ఆన్లైన్ లో ఇసుకను బుక్ చేసుకోవడానికి అనుమతిస్తుందని ఇసుక డెలివరీల కోసం ట్రాకింగ్ను అందిస్తుందని. ఇసుక కార్యకలాపాల నిర్వహణకు సమర్థవం తమైన పారదర్శక ప్రక్రియ ను నిర్ధారిస్తుందన్నారు. వినియోగదారులకు నిర్వహణ వ్యవస్థకు ప్రయోజనం చేకూరుతుం దన్నారు. గ్రామాలలో వాగులు వంకలలో ఇసుకను ఉచితంగా ఎడ్ల బళ్ళు ట్రాక్టర్ల సహకారం తో తీసుకుని వెళ్లే అవ కాశం ఉందన్నారు. 2000 చదరపు అడుగుల లోపు గృహాన్ని నిర్మించుకునే వారు వ్యక్తిగత వినియోగ దారులని వీరికి ఆన్లైన్లో బుక్ చేస్తే ఇసుక సరఫరా చేసే అవకాశం ఉందని, 2000 చదరపు అడుగులు పైబడి ప్రభుత్వ భవన నిర్మాణాలు, ఇతర భవనాలు నిర్మించేవారు బల్క్ వినియోగదారులు గా గుర్తిస్తారన్నారు. ఈ గుత్తేదారులు తాము నిర్మించే భవనాల ప్లాన్లు ఆన్లైన్లో దరఖాస్తు చేస్తే సంబంధిత తాసిల్దారు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి తదుపరి జిల్లా జాయింట్ కలెక్టర్ లాగిన్ కి చేరి చేరుతుందని వారు అనుమతిస్తే ఇసుక ఆన్లైన్లో బుక్ అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణాకు తావు లేకుండా సాంకేతికతను పూర్తిగా అనుసంధానం చేయాలని ఆయన సూచించారు. వ్యక్తిగత వినియోగదారుడు గ్రామంలో భవనం నిర్మిస్తున్నది లేనిది, ప్లాన్ ప్రకారం సంబంధిత పంచాయతీ లేదా సచివాలయం సిబ్బంది పర్యవేక్షించాలన్నారు రవాణా వాహనాలకు లోడింగ్ కు జాప్యం లేకుండా వెయిటింగ్కు ఆస్కారం లేకుండా పటిష్టమైన విధానాన్ని అవలంబించాలని సూచించారు జిల్లా కలెక్టర్లు తమ డాష్ బోర్డులో రోజువారి ఇసుక నిర్వహణ వ్యవస్థకు సంబంధించి ఫిర్యాదులు వస్తే వెంటనే చర్యలు తీసుకుని ఏ ఒక్క ఫిర్యా దు నమోదుకు ఆస్కారం లేకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు మోడరన్ వరల్డ్, రాపిడో మాదిరిగా పారదర్శకత తో ఇసుక నిర్వహణ వ్యవస్థ కొనసాగాలని సూచించారు. ఒక గంటలో ఎన్ని లారీలు లోడింగ్ అవుతాయో నిర్ధారించుకుని ఆ మేరకు ఇసుక నిల్వ ఆధారంగా వాహనాలను అనుమతిం చాలని సూచించారు. మొదటిగా బుక్ అయిన ఆర్డర్ కు అనుగుణంగానే ఫస్ట్ టు ఫస్ట్ సర్వ్ చేయా లని సూచించారు. జిల్లా గనుల శాఖ ద్వారా ద్వారా సప్లై పాయింట్ల యొక్క మాస్టర్ డేటా బేస్ను రూపొందించడం జరిగిందని ఏజెన్సీ ఎంప్యానెల్ చేయబడిన వాహనాలను సరఫరా పాయింట్లకు లింక్ చేస్తుందన్నారు. బుకింగ్ ఆర్డర్ వివరాలతో ముం దుగా ఆమోదించ బడిన ఏజెన్సీకి ఇసుక సరఫరా చేయబడుతుందన్నారు ఎప్పుడైనా ఇసుక పారద ర్శకంగా లభిస్తుందని నమ్మకాన్ని ప్రజల్లో పెం పొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలక్టరేట్‌లో జవాబుదారీతనం ఎక్కడ..?

- సామాన్య ప్రజానీకం దరఖాస్తులు ఎక్కడ..?
- జిల్లా మానవహక్కుల సంఘం అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్



**భద్రాద్రికొత్తగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలో గత 6నెలల నుండి అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడుతున్న వారు అంతా ఉన్నత స్థాయి అధికారులే అని ఈ విషయంలో ప్రజలు గమనించాల్సిన ఉందని, జిల్లా నూతన కలక్టరేట్ వరకు అవినీతి పాకిందని, అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపే కఠినమైన చట్టాలు తేవాలని మానవహక్కుల సంఘం భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతీ శాఖలో అధికారుల ఆఫీసులోకి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసి , అధికారుల పనితీరుపై దృష్టి పెట్టాలని , సంబంధిత పరిపాలన యంత్రాంగం అంతా బాధ్యతగా పనిచేసేలా చూడాలని కోరారు. జిల్లా ప్రజానీకానికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల ద్వారా వారి సమస్యలను, స్థానిక గ్రామ, మండల, జిల్లా అధికారుల దృష్టికి ఒక అర్జీతో విన్నవించుకుంటూ దరఖాస్తులో సంబంధించిన విషయం ద్వారా తెలియజేస్తున్నారు. వారి దరఖాస్తులలో ఉన్న సమస్యలపై సంబంధించిన శాఖ అధికారులు దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత సమయంలోగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. కానీ కొందరు అవినీతి అధికారులు వారి స్వలాభం కోసం పేద ప్రజల దరఖాస్తులను పరిశీలించకుండా అవినీతి వైపే మొగ్గు చూపుతున్నారని దుయ్యబట్టారు. దీని వలన ప్రజల సమస్యలు, వారి దరఖాస్తులు మొదటి దశలోనే విఫలం అవుతున్నాయని పేర్కొన్నారు. కాబట్టి అవినీతి నిర్మూలన పరిష్కార మార్గాలపై అత్యున్నత అధికారులు దృష్టిసారించి ప్రజా సమస్యల దరఖాస్తుల మీద దృష్టిసారించి ప్రతి దరఖాస్తుదారుడికి జవాబుదారితనంగా అధికార యంత్రాంగం పని చేయాలని జిల్లా మానవహక్కుల సంఘం అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ తెలియజేశారు. అలాగే అధికారులు సదరు దరఖాస్తుదారుడికి రాతపూర్వకంగా ఇన్ని రోజుల్లో మీరు ఇచ్చిన దరఖాస్తును బాధ్యతగా పరిశీలించి సమాధానం తెలియజేస్తే ప్రజా సమస్యలు తీరతాయని జానకిరామ్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర మహిళా చైర్‌పర్సన్‌కు గార్డ్స్ ఫర్ ఆర్ టి ఐ ప్రతినిధుల వినతి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరానికి వివిధ కార్యక్రమాలకోసం వచ్చిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మికి గార్డ్స్ ఫర్ ఆర్ టి ఐ ప్రతినిదులు వరదా నాగేశ్వరరావు సమక్షంలో ఆర్ అండ్ బి అతిధి గృహంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. శాటిలైట్ సిటీ ఏ బ్లాక్ లో ప్రభుత్వ పాఠశాలలో టీచర్ గా పని చేస్తున్న సన్యాసిరావు అనే ఉపాధ్యాయుడు పిల్లలపై జరిగిన లైంగిక వేధింపుల కేసు విషయమై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. బొమ్మూరు పోలీస్ స్టేషన్లో పోక్సో చట్ట ప్రకారం ఎఫ్ ఐ ఆర్ రిజిస్టర్ చేశారని కానీ ముద్దాయిని ఇంతవరకు అరెస్ట్ చేయలేదని వివరించారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ మహిళా కన్వీనర్ ఆకుల విజయ భారతి, ముద్దాల అను,కృష్ణ చైతన్య,ముత్యాల పోసికుమార్,వనచర్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.



## ఖాతాదారుల సేవలకు ప్రాధాన్యం..

### కేసిబిఎస్ చైర్మన్ కోసూరి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కేసిబిఎస్ పురోవృద్ధికి కారణమైన ప్రతి ఒక్క ఖాతాదారునికి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ కోసూరి శ్రీనివాస్ సత్య నారాయణమూర్తి తెలిపారు. స్థానిక రామయ్య వీధిలోని కెసిబిఎస్ కార్యాలయ ఆవరణలో సంస్థ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ట్రస్ట్ హాస్పిటల్ సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్డియాలజీ, నెఫ్రాలజీ, జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ సమస్యలకు సంబంధించి వైద్యనిపుణులు హాజరై వైద్య సేవలు అందించారు. సభ్యుల వైద్య సమస్యలకు అనుగుణంగా అవసరమైన పరీక్షలు చేసి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కెసిబిఎస్ చైర్మన్ కోసూరి శ్రీనివాస సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఖాతాదారుల తోడ్పాటుతో శత వసంతాలు పూర్తి చేసుకున్న కేసిబిఎస్ మరిన్ని మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కే సి బి ఎస్ ఉపాధ్యక్షుడు రెడ్డి వీర రాజేంద్రకుమార్ మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధి కోసం ప్రతి ఉద్యోగి మరింత కష్టించి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ కోసూరి తో పాటు పాలకవర్గ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కేసిబిఎస్ మాజీ అధ్యక్షులు కోసూరి కృష్ణారావు,కోసూరి యదుసూర్య చిత్రపటాలకు తొలుత పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెసిబిఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య, ముమ్మిడి వెంకటరమణ, ముత్తా మధు, మేనేజర్ చీమలకొండ గంగాధరం ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - 2047 విజన్ రూపకల్పనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్






**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వర్ణాంధ్ర2047 విజన్‌కు సంబంధించి జిల్లా, మండల కార్యాచరణ ప్రణాళికలు రూపకల్పనకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిరాబ్ కుమార్ ప్రసాద్ అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు సంబంధించి జిల్లా, మండలాల వారీగా రూపొందించాల్సిన కార్యాచరణ ప్రణాళికకు తిసుకోవలసిన అంశాలపై సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్.. జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశనం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులతో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 విజన్ కు సంబంధించి జిల్లా కార్యాచరణ ప్రణాళికను అక్టోబరు 15 నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లా కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనలో చేర్చాల్సిన ప్రధాన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ నేపథ్యంలో తొలుత మండల, మున్సిపల్ స్థాయిలో యాక్షన్ ప్లాన్ ఈ నెల 30 నాటికి రూపొందించాలన్నారు. ఇందుకు గ్రామ సభలు నిర్వహించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వివిధ శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రానున్న ఐదేళ్ళ కాలంలో 2024-25 నుంచి 2028-29 వరకూ విజన్ ప్లాన్ కు నివేదిక సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ప్రతీ శాఖ స్వర్ణాంధ్ర-2047 విజన్ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో, పరిశ్రమలు, మానవ వనరులు, వైద్య, విద్యా విధానం, నైపుణ్య అభివృద్ధి వంటి అంశాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పరిపాలన పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ వినాయక మండపం వద్ద భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యేక పూజలు

**భద్రాద్రికొత్తగూడెం, విశ్వ వాయిస్ న్యూస్ :** ముదిరాజ్ బజార్ నందు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ కమిటీ వారు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, ఎండి నవాబ్, అరికెల తిరుపతిరావు, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి, లకావత్ వెంకటేశ్వర్లు, నాగేంద్ర, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, అవులూరి దుర్గాప్రసాద్, కల్లూరి భాను, ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## దేవాదాయ శాఖలో భారీ అన్న వితరణ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** వినాయక చవితి మహోత్సవాలను పురస్కరించుకొని గురువారం కాకినాడ దేవాదాయ శాఖ ఉప కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ ఆర్జేసీ కే సుబ్బారావు హాజరై అన్న ప్రసాదాన్ని అందరికీ వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏడాది వినాయక చవితి మహోత్సవాలను తమ దేవాదాయ శాఖ ఆవరణలో ఉన్న వినాయక స్వామివారి ఆలయంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. నవరాత్రులు ముగిసిన అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించి హాజరైన భక్తులకు దగ్గరుండి తమ సిబ్బంది ద్వారా వడ్డిస్తామన్నారు. తమ సిబ్బంది అందిస్తున్న సహకారం వల్లనే ఈ కార్యక్రమం విజయవంతం అయిందని అందువల్ల వారికి సుబ్బారావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించడం ఎంతో సంతృప్తినిచ్చిందని సుబ్బారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కెవివి రమణ, పర్యవేక్షకుడు కే నాగేశ్వరరావు, డీఈవో టీవీఎస్ సుబ్రహ్మణ్యం, అర్చకులు జోగయ్యశాస్త్రి, కార్యాలయ సిబ్బంది, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ముద్దాల అను పుట్టినరోజు వేడుకలు

- పోసికుమార్,సత్య దంపతుల సేవలు అభినందనీయం
- అను చేతుల మీదుగా వృద్ధులకు భోజనాలు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణి



**ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** గురువారం ఉదయం ధవలేశ్వరం స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద ట్రస్ట్ అధ్యక్షుడు ముత్యాల సత్య పోస్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో ఏపీ స్టేట్ కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వైయస్సార్సీయుసి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ముద్దాల అను జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముద్దాల అను పాల్గొని కేక్ కట్ చేసి తదుపరి అను దంపతుల చేతుల మీదగా వృద్ధులకు భోజనాలు బిస్కెట్ ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా అను మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని నమ్మి ప్రతినిత్యం వృద్ధులకు అన్నదానం చేస్తున్న పోసి కుమార్ సత్య దంపతుల సేవలు అభినందనీయమని ఇలాంటి కార్యాలయం వద్ద వృద్ధుల మధ్యలో నా జన్మదిన వేడుకలు జరుపు కోవటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ పోసి కుమార్ మాట్లాడుతూ ముద్దాల అను ఎల్లప్పుడూ సామాజిక సేవలో ముందు ఉంటారని,సమాజంలో ఇలాంటి మంచి వ్యక్తులు అరుదుగా ఉంటారని అలాంటి అను పుట్టినరోజు వేడుకలు మా కార్యాలయంలో జరగటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.పి నాయుడు, వృద్ధులు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# చీరలో మీనాక్షి.. ఆ అందమేంటి



ఇటీవల కాలంలో టాలీవుడ్‌లో బాగా ట్రెండ్ అవుతున్న నటి మెనాక్షి చౌదరి మరోసారి తన అం దంతో సోషల్ మీడియాలో సందడి చేసింది. ఈ సారి ఆమె వైలెట్ కలర్ చీరలో తన అందాన్ని, నవ్వును ప్ర దర్శిస్తూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఆమె చీరలో ఉన్న క్లాసిక్ లుక్ అభిమానులను అద్భుతంగా ఆకర్షిస్తోంది. ఈ ఫోటో షూట్‌కి సంబంధించిన ఫోటోలు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా, అభిమానుల నుంచి మంచి స్పందన లభించింది. అందం, ప్రతిభ కల బోసుకున్న టాలీవుడ్ నటి మీనాక్షి చౌదరి, ప్రస్తుతం యువతలో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన మీనాక్షి, "ఇచ్చట వాహనములు నిలుపరాదు"తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టి, "ఖిలాడి", "హిట్ 2" వంటి చిత్రాలతో తన ప్రతిభను నిరూపించుకుంది. తెలుగులో ఈ బ్యూటీకి ప్రత్యేకమైన ఇమేజ్ ఏర్పడింది. రాబోయే రోజుల్లో మరింత క్రేజీ ప్రాజెక్టుల్లో నటించనుంది. ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న సినిమాల లైనప్ చూస్తే, "మెకానిక్ రాకీ," "విశ్వంభర," "లక్కీ భాస్కర్," మరియు "మట్కా" వంటి ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఇందులో ఏదైనా ప్రాజెక్ట్ హిట్ అయితే, ఆమె స్టార్ హీరోయిన్ల జాబితాలో చేరిపోతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. మీనాక్షి చౌదరి కేవలం టాలీవుడ్ లో మాత్రమే కాకుండా ఇతర ఇండస్ట్రీలలోనూ తన సత్తా చాటాలని చూస్తోంది. ఇటీవల విజయ్ హీరోగా నటించిన "GOAT" సినిమాలో స్పెషల్ పాత్రలో నటించింది. ఈ ప్రాజెక్ట్ భారీగా సక్సెస్ కాలేదు కానీ ఆమెకి కొత్త అవకాశాలు వస్తున్నాయి. అదేవిధంగా, మీనాక్షి ఫ్యాషన్ సెన్స్ కూడా ప్రత్యేకంగా ఉంటుందనే చెప్పాలి. ఇక ఆమె అందాన్ని పొగుడుతూ ఫ్యాన్స్ రియాక్ట్ అవుతున్నారు. ఇటీవల కాలంలో అమ్మడు ఇలా తన అందంతో భారీగా ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. ఇక రాబోయే రోజుల్లో ఈ బ్యూటీ తన కెరీర్ ను మరింత ముందుకు తీసుకెళ్ళే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# అన్న మహేష్ లాగే తమ్ముడు తారక్!



సూపర్ స్టార్ మహేష్ ని బాలీవుడ్ లో ఎప్పుడు సినిమా చేస్తారని తరుచూ అడిగేవారు. కానీ తనకెప్పుడు బాలీవుడ్ కి వెళ్లి సినిమా చేసే ఆలోచన లేదని ఎంతో ఓపెన్ గానే చెప్పాడు. తెలుగు సినిమాలే చేస్తానన ని..నా మాతృ భాష తెలుగును వదిలేసి వెళ్లడం దేనికి అన్నట్లు? ఎన్నోసార్లు బధులిచ్చారు. చివరికి పాన్ ఇండియాలో తెలుగు సినిమా సత్తా చాటే సరికి అక్కడ హీరోలే ఇక్కడికొచ్చి సినిమాలు చేసే పరిస్థితి తలెత్తింది. మహేష్ ఇప్పుడు పాన్ ఇండియాలో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా విజయం తర్వాత అతడి రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. పాన్ ఇండియా సినిమా చేయకముందే బాలీవుడ్ హీరోయిన్లు అంతా మహేష్ కి వీరాభిమానులుగా మారారు. ఇక సినిమా చేసి హిట్ కొడితే ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. అయితే మహష్ తమిళ్ లో మాత్రం తెలుగుతో పాటు ఏకకాలంలో ఒకటి రెండు సినిమాలు చేసారు. ఆ సినిమాలు అక్కడ పెద్దగా సరైన ఫలితాలు సాధించలేదు గానీ..ఒకప్పుడు తెలుగు సినిమా తమిళనా డులో ఉండేది? అన్న కోణంలో మహేష్ ఆ రకంగా తమిళ్ పై ఆసక్తి చూపించారు. తాజాగా తారక్ కూడా అన్న మహేష్ దారిలోనే కనిపిస్తున్నాడు. ఇటీవలే దేవర ప్రమోషన్ లో భాగంగ వెట్రీ మారన్ ఒకే అంటే తమిళ్ సినిమా చేయడానికి నేను సిద్ధం అన్నాడు. ఆ రకంగా పరభాషకు...ఒకప్పుడు కలిసిన పరిశ్రమకు తారక్ సైతం ఎంతో రెస్పెక్ట్ ఇచ్చాడు. వాస్తవానికి ఆర్ ఆర్ ఆర్ తర్వాత తారక్ తో చాలా మంది బాలీవుడ్ దర్శకులు అక్కడ సినిమాలు చేయాలనుకున్నారు. కరణ్ జోహార్ లాంటి నిర్మాతలు లాగే ప్రయత్నం చేసారు.

కానీ తారక్ మాత్రం ఆ ఛాన్స్ తీసుకోలేదు. దక్షిణాది పరిశ్రమతో తారక్ ది ఎంతో ప్రత్యేకమైన అనుబంధం. తారక్ కూడా కన్నడిగి. ఆయన బంధువులు, స్నేహితులు ఎంతో మంది ఉన్నారు.

సినీ వాయిస్ CINEMA

# సంయుక్త దృష్టిలో గేమ్ ఛేంజర్



పరిశ్రమలతో సంబంధం లేకుండా నటీనటులంతా హేమ కమిటీ రిపోర్ట్ పై స్పందిస్తున్నారు. ఇప్పుడీ లిస్ట్ లోకి సంయుక్త మీనన్ కూడా చేరింది. బేసిగ్గా మలయాళీ అయిన ఈ ముద్దుగుమ్మ, ఎక్కువగా తెలుగు సినిమాల్లో నటిస్తోంది. తొలిసారి హేమ కమిటీపై, కాస్టింగ్ కౌచ్ పై స్పందించింది సంయుక్త మీనన్. హేమ కమిటీని మల్లూవుడ్ లో గేమ్ ఛేంజర్ గా అభివర్ణించింది. "చాలా రంగాల్లానే మలయాళ చిత్రసీమ కూడా ఓ అసంఘటిత రంగం. అడవిలో చిక్కుకొని దారి కోసం వెదుకుతున్న స్థితిలో ఉంది. దీన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది కొన్ని రకాల దోపిడీలకు పాల్పడే ఆస్కారం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో హేమ కమిటీ, చిత్రసీమకు ఓ దిశానిర్దేశం చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇకపై మహిళలకు అక్కడ మరింత భద్రత దక్కుతుంది. హేమ కమిటీ మలయాళ చిత్రసీమకు గేమ్ ఛేంజర్ గా మారుతుంది." పరి శ్రమలో రక్షణ, శుభ్రత, సౌకర్యాలు మహిళలందరికీ సమానంగా అం దాలని డిమాండ్ చేస్తోంది సంయుక్త మీనన్. ఈ విషయంలో స్టార్ డమ్ ను లెక్కలోకి తీసుకోకూడదని, మహి ళలందరికీ ఈ 3 అంశాలు సమా నంగా అందినప్పుడు మాత్రమే పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడింది. సినీ పరిశ్రమలోనే కాకుండా, చాలా రంగాల్లో స్త్రీలు దోపిడీకి గురవుతున్నారని.. అందుకే హేమ కమిటీ నివేదిక చూసిన తర్వాత తనకు ఆశ్చర్యం కలగలేదని తెలిపింది సంయుక్త.

# జానీ మాస్టర్ అరెస్ట్..!

స్టార్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషాపై లైంగిక వేధింపుల కేసు నమోదు కావడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో దుమారం రేపుతోంది. ఇటీవల అతడిపై పోక్సో నమోదు చేసిన నార్సింగ్ పోలీసులు.. తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. నెల్లూరులో ఉన్నాడని జోరుగా ప్రచారం జరగడంతో అక్కడి పోలీసులను సంప్రదించారు. కానీ ఆ తర్వాత అక్కడ లేడని తెలుసుకున్నారు. అయితే పరారీలో ఉన్న జానీ మాస్టర్ ను తాజాగా బెంగళూరులో ఉన్నట్టు గుర్తించారు పోలీసులు. సిటీలో ఉన్న అతడిని గురువారం ఉదయం అదుపులోకి పోలీసులు తీసుకున్నారు. సైబరాబాద్ ఎస్ వోటీ పోలీసులు అతడిని ప్రస్తుతం హైదరాబాద్ తీసుకొస్తున్నారు. ఆ తర్వాత నేరుగా ఉప్పర్ పల్లి కోర్టులో హాజరుపరచనట్లు తెలుస్తోంది.



# కోతి వల్ల గ్రామ తాగునీరు కలుషితం కాలేదు

- అదంతా సామాజిక మాధ్యమాల పు(షి)కారే
- తాగునీటి పరిక్షల్లో బయట పడిన స్వచ్ఛత
- నీళ్ళ ట్యాంకుల పరిశుభ్రం, క్లోరినేషన్
- అతిసారకు కారణం ఆహారం కలుషితమే
- అతిసార బాధితులకు మెరుగైన వైద్యం
- మాంసాహార విక్రయాలపై తాత్కాలిక నిషేధం
- తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రచారం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పిల్లికి చెలగాటం... ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్టుంది ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి... మండల స్థాయిలో రమారమి 27 వరకూ వివిధ ప్రభుత్వ శాఖలు ఉంటే ఒక్కో శాఖకు రోజుకు సగటున మూడు నుంచి నాలుగు ఆర్టీఐ దరఖాస్తుల తాకిడి . ఆపై డబ్బుకు వత్తిళ్ళ బేరసారాలు ... కుదర కపోతే సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాల ప్రచారంతో ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిత్వ హననం ... ఇంకో పక్క రాజకీయ పక్షాల రకరకాల వత్తిళ్లు... వెరసి ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి మాదిరి విపత్కర పరిస్థితి. ఇదండీ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మండలంలో నేడు దాపురించిన ప్రజల సామాజిక, రాజకీయ, భౌతిక విన్యాసాల తీరు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఒక్క అతిసారం కేసు నమోదై చికిత్స పొందారు. ఈ ఆస్పత్రి అభివృద్ధి సంఘం అధ్యక్షుడు, శంఖవరం మండలాధీశుడు పర్వత రాజబాబు మధ్యాహ్నం ఆ రోగిని పరామర్శించారు. పంచాయతీ తాగు నీటి కాలుష్యం వల్ల కాదని, కేవలం కలుషిత ఆహారం వలననే అతిసారం సోకిందని, తాగు నీరు కలుషితం ఐతే గ్రామంలో పంచాయితీ కుళాయిల నీరు ఎంత మంది తాగితే అంత మందికీ కూడా ఖచ్చితంగా అతిసారం వ్యాపిస్తుందని ఆస్పత్రి ప్రధాన వైద్యులు ఆర్.వి.వి.సత్యనారాయణ మండలాధీశునికి పూసగుచ్చినట్టు వివరించారు. అంతే కాకుండా వెను వెంటనే ఆస్పత్రి, క్షేత్ర స్థాయి వైద్య సిబ్బందికి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి అతిసారం పట్ల వారిని జాగరూకులను చేసారు. సిబ్బంది విధిగా పాటించాల్సిన మార్గదర్శకాలను వైద్యులు తన సిబ్బందికి వివరించారు. ఆ తర్వాత శంఖవరం గ్రామంలో తాగు నీరు కలుషితం కారణంగా అతిసార ప్రబలిదంటూ సామాజిక మాధ్యమాల్లో మండలాధీశుడు ఓ పోస్టు పెట్టారు. దీంతో డయేరియా రోగులకు మెరుగైన వైద్యం అందించండి - ఎంపీపీ పర్వత రాజబాబు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను పరామర్శించిన ఎంపీపీ రాజబాబు శీర్షికన... శంఖవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శంఖవరం మండల ఎంపీపీ పర్వత గుర్రాజు (రాజబాబు) ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల్లో భాగంగా డయేరియా కేసులపై ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్య అధికారి ఆర్వివి. సత్యనారాయణను వివరాలు అడిగి తెలుసు కున్నారు. డయేరియా బారిన పడిన రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం రోగులను పరామర్శించి సీజనల్ వ్యాధుల పట్ల శుభ్రమైన ఆహారాన్ని భుజించి, కాచి చల్లార్చిన నీరుని మాత్రమే తాగాలని అన్నారంటూ ఎక్కువ మందికి అతిసారం ప్రబలిందనే అర్థం వచ్చేలా తెల్లారే సరికి కొందరు విలేకరులు వార్తలను వండి వార్చేసారు. నిజానికి ఎంత మందికి అతిసారం సోకిందో ఆ వార్తల్లో పేర్కొన లేదు. బుధవారం మధ్యాహ్నం నుంచి గురువారం మధ్యాహ్నానికి 13 డయేరియా కేసులు ఆస్పత్రిలో నమోదు అయ్యాయి. మంగళవారం రాత్రి సమయానికి సచివాలయం 3 పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం వెనుక ఓవర్ హెడ్ వాటరు ట్యాంకులో కోతి పడిందని, అందుకే కుళాయిల నీరు పట్టుకోడం లేదని, బుధవారం ఉదయానికి సచివాలయం 1లోని ఎస్సీ కాలనీలోని ఓవర్



హెడ్ ట్యాంకులో కోతి పడిందని, అలాగే మధ్యాహ్నానికి సచివాలయం 2 పరిధిలోని వి.వెంకటాపురం దారిలోని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులో కోతి పడిందని పుకారులు పుట్టించి ప్రచారం చేసారు. ఈ ఆరోపణల నేపథ్యంలో గ్రామంలోని 11,039 మంది ప్రజానీకానికి తాగు నీరు అందిస్తున్న మూడు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, ఒక జిఎల్ఆర్ వాటర్ ట్యాంక్ కు పైన బలమైన మూతలు వేసి ఉన్నాయని బుధ, గురువారం తనిఖీల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల సమక్షంలో నిర్ధారించారు. సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఆస్పత్రి ఎం.ఎల్.హెచ్.పీలు వేర్వేరుగా తాగు నీటి పరీక్షలను ప్రజలు, మీడియా సమక్షంలోనే నిర్వహించి, నాలుగు వాటర్ ట్యాంకుల నీళ్ళు కూడా కలుషితం కాలేదని నిర్ధారించారు. అంతే కాదు నిర్ణీత కాలం ప్రకారం ట్యాంకులను పరిశుభ్రం చేసి, క్లోరినేషన్ చేస్తూ ఉన్నప్పటికీ కూడా కోతి ఆరోపణల నేపథ్యంలో బుధవారం, గురువారాల్లో కూడా మరో మారు తాజాగా ట్యాంకులను పరిశుభ్రం చేసి, క్లోరినేషన్ చేసారు. సగర కాలనీ, సిబ్బంది వీధి రామాలయం, అంబేద్కర్ నగర్ పాఠశాల, సచివాలయం 2 పరిధిలోను ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించారు. చివరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్నం 12 గంటలకు పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ నేతృత్వంలో ప్రధాన వైద్యులు ఆర్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన మండల మేజిస్ట్రేట్, తాహసిల్దార్ ఎస్.పోతురాజు, ఎంపీడీవో గరగా శివరామకృష్ణయ్య, ఈవోపీఆర్డీ జయంతి వెంకట శివరామకృష్ణ, సర్పంచ్ బందిలి గన్నియ్యమ్మ, ఉప సర్పంచ్ చింతంనీడి కుమార్, శంఖవరం జనసేన గ్రామ సంఘం అధ్యక్షుడు మేకల కృష్ణ, ముగ్గురు కార్యదర్శులు చెన్నమశెట్టి శ్రీరామ చంద్రమూర్తి, కోడూరి శంకరాచార్యులు, సరమర్ల సత్యవెంకట్ సమక్షంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. తాగు నీటి ట్యాంకుల్లో కోతి పడలేదనీ, తాగు నీరు కలుషితం కాలేదు నీ, ఇది కేవలం సోషల్ మీడియా అభూత కల్పనేననీ, కేవలం అసత్య ప్రచారమేననీ పర్వత సురేష్, గరగా శివ రామకృష్ణయ్య, ఆర్.వి.వి. సత్యనారాయణ గంటాపథంగా కొట్టిపారేశారు. గ్రామంలోని డయోరియాకు ఆహారం కలుషితం కావడం, పౌరులు వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పరి శుభ్రతలను పాటించక పోడమే ఏకైక కారణమని త్రిమూర్తులు ముక్త కంఠంతో ప్రకటించారు. అతిసార బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తూ ఉన్నామనీ, అవసరమైతే ప్రత్తిపాడు, రౌతులపూడి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాల నుంచి అవసరమైన మందులను తెప్పిస్తా మన్నారు. అంతే కాకుండా మాంసాహార విక్రయాలపై తాత్కాలిక నిషేధం విధించామని, నిషేధం సడలించే వరకూ దుకాణాలు తెరవొద్దని ఆదేశించామనీ, తాగునీరు, పరిశుభ్రమైన తాజా ఆహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని గ్రామం అంతటా టాం టాం ప్రచారం చేస్తామని ప్రకటించారు. అలాగే గ్రామంలోని సామూహిక అన్న సంతర్పణల కార్యక్రమాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తా మన్నారు. వీటిని తాత్కాలికంగా వాయిదా వేయించేందుకు ఆలోచన చేస్తా మన్నారు. ఇకపై సామాజిక మాధ్యమాల్లో జరిగే తప్పుడు ప్రచారాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రామంలోని వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు భేషుగ్గా ఉందని, అందరూ సమన్వయ, సహకారంతో గ్రామా భివృద్ధికి కృషి చేస్తున్నారని పర్వత సురేష్ ప్రకటించారు.

# స్వచ్ఛ భారత్ కార్యక్రమం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక వై జంక్షన్ వద్ద ఉన్న కంబాలపేట అర్బన్ హెల్త్ సెంటర్ నందు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత లపై అవగాహన కల్పించారు. అలాగే సిబ్బంది తో స్వేచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సదస్సులో జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డాక్టర్ శ్రీహరి బాబు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రత తో ఉంచుకోవడం గురించి,వీధి వీధికి స్వేచ్ఛ ఆంధ్ర మిషన్ తద్వారా స్వేచ్ఛ భారత్ మిషన్ కోసం ప్రచారం చేసి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కంబాలపేట యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లాది కృష్ణ, అనూహ్య, హెల్త్ సూపర్వైజర్ డీడీ భవానీ, ఏఎన్ఎమ్ లు,ఆశా వాలంటీర్స్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాల విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

### రామచంద్రాపురం సీఐ కె .అశోక్ కుమార్ వెల్లడి




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించడం వల్ల విద్యార్థులకి ఉజ్వల భవిష్యత్ ఉం టుందని తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సత్ప్రవర్తనతోటి గురు వుల యందు గౌరవంతో విద్యార్థులు చదువుకుంటే ఉన్నతమైన భవిష్యత్తు లభిస్తుందన్నారు. స్థానిక కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో జరిగిన అవగాహన కార్య క్రమంలో సీఐ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకి దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలు నడిపే సందర్భంలో ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com